



# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు




లాభాల్లో ప్రారంభమై.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 28 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 331/ పేజీలు : 8 / వెల : రూ.5/-




మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పించిన

# సీఎం చంద్రబాబు

**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది**

**ఢిల్లీలో మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు..**

**ఆయన మరణం బాధాకరం..ఆయన దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారు..**

**ఢిల్లీ:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పించిన

..2వ పేజీలో





మన్మోహన్ సింగ్ మృతితో తెలుగు రాష్ట్రాలు శోకసంద్రంలో మునిగాయి. మన్మోహన్ సింగ్ తన పాలనలో తెలుగు రాష్ట్రాలపై చెరగని సంతకం చేశారు. ప్రతిష్టాత్మక పనికి ఆహార పథకాన్ని అనంతపురం వేదికగా ప్రారంభించారు. మరోవైపు మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించింది.

మన్మోహన్ సింగ్ తన పాలనలో తెలుగు రాష్ట్రాలపై..

# చెరగని సంతకం..!!

## శోకసంద్రంలో తెలుగువారు...

- మన్మోహన్ సింగ్‌కు తెలుగు రాష్ట్రాలతో విడదీయలేని అనుబంధం ఉంది
- ప్రధానిగా పేదలకు ఉపయోగపడే పథకాలను తీసుకొచ్చారు మన్మోహన్ సింగ్
- పేదలు పస్తులు ఉండొద్దన్న ఉద్దేశంతో పనికి ఆహార పథకాన్ని ప్రవేశపెట్టారు
- అనంతపురంలో ఉపాధి హామీ పథకాన్ని లాంచ్ చేశారు మన్మోహన్ సింగ్
- ఈ పథకం యూపీఏ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెట్టింది
- మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది
- ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కాంగ్రెస్ ఏపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు
- కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఏపీ నేతలు రాజీనామా చేస్తామన్నా
- మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదన్నారు హస్తంపార్టీ నేతలు
- పార్లమెంట్‌లో రచ్చజరిగినా ఇచ్చిన మాట ప్రకారం
- తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు మన్మోహన్ సింగ్
- పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ చేయించేందుకు
- మన్మోహన్ సింగ్ కీలక భూమిక పోషించారు
- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే తప్పకుండా ప్రత్యేక హోదా ఇచ్చేవాళ్లం
- మన్మోహన్ సింగ్ మరణం పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు,
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు
- నేడు ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు సెలవు ప్రకటించారు తెలంగాణ సీఎం

మన్మోహన్ సింగ్‌కు తెలుగు రాష్ట్రాలతో విడదీయలేని అనుబంధం ఉంది. ప్రధానిగా పేదలకు ఉపయోగపడే పథకాలను తీసుకొచ్చారు మన్మోహన్ సింగ్. పేదలు పస్తులు ఉండొద్దన్న ఉద్దేశంతో పనికి ఆహార పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆ పథకాన్ని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రారంభించారు. అనంతపురంలో ఉపాధి హామీ పథకాన్ని లాంచ్ చేశారు మన్మోహన్ సింగ్. ఈ పథకం యూపీఏ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెట్టింది. అలాగే పేదల కడుపు నింపింది. మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కాంగ్రెస్ ఏపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారని.. కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఏపీ నేతలు రాజీనామా చేస్తామన్నా మన్మోహన్ సింగ్ వెనక్కి తగ్గలేదన్నారు హస్తంపార్టీ నేతలు. పార్లమెంట్‌లో రచ్చజరిగినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు మన్మోహన్ సింగ్. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ చేయించేందుకు మన్మోహన్ సింగ్ కీలక భూమిక పోషించారన్నారు అప్పటి కేంద్రహోంమంత్రి షిండే . కాంగ్రెస్ అధికారం కోల్పోయాక విభజన సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేశారు మన్మోహన్ సింగ్. విభజన హామీలన్నీ కేంద్రం నెరవేర్చాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనన్నారు మన్మోహన్ సింగ్. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే తప్పకుండా ప్రత్యేక హోదా ఇచ్చేవాళ్లమన్నారు. మన్మోహన్ సింగ్ మరణం పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. నేడు ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు సెలవు ప్రకటించారు తెలంగాణ సీఎం. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ కృషి ఎప్పటికీ మరవలేమన్నారు బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

'మాకే ఎదురు చెబుతావా?' గాలివీడు ఎంపీడీవోపై...

# వైకాపా నేత దాడి!!

**ఎంపీపీ ఛాంబర్ తాళం ఇవ్వాలని అడగ్గా.. ఎంపీపీకి మాత్రమే ఛాంబర్ తాళాలు ఇస్తామని ఎంపీడీవో స్పష్టం చేశారు**

- ఎంపీపీ ఛాంబర్ తాళం ఇవ్వాలని అడగ్గా.. ఎంపీపీకి మాత్రమే ఛాంబర్ తాళాలు ఇస్తామని ఎంపీడీవో స్పష్టం చేశారు
- మాకే ఎదురు చెబుతావా? అంటూ జవహర్‌బాబుపై సుదర్శన్‌రెడ్డి, అతని అనుచరులు ఒక్కసారిగా దాడికి దిగారు
- కుర్చీలో నుంచి కిందపడిపోయినా ఆగకుండా కాళ్లతో తన్నుతూ పిడిగుద్దులు గుద్దారు
- తీవ్రంగా గాయపడిన ఎంపీడీవో జవహర్‌బాబును పోలీసులు రాయచోటి ఆసుపత్రికి తరలించారు
- ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు సుదర్శన్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని ఎస్పీ కార్యాలయానికి తరలించారు
- తనపై దాడి జరిగిన తీరును ఎంపీడీవో జవహర్‌బాబు మీడియాకు వివరిస్తూ కన్నీటి పర్యంతం
- గది తాళాలు ఇవ్వనందుకు వైకాపా నాయకుడు సుదర్శన్ రెడ్డి, ఆయన 20 మంది అరుచరులు నన్ను విచక్షణారహితంగా కొట్టారు
- అడ్డొచ్చిన నా మేనల్లుడిని కూడా కొట్టారు..అతను చాలా సందర్భాల్లో అనుచరులతో వచ్చి ఎంపీపీ గదిలో మద్యం సేవించేవారు
- వైకాపా నేతల నుంచి నాకు ప్రాణ హాని ఉంది. ప్రభుత్వం నాకు రక్షణ కల్పించాలి



**గాలివీడు:** అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుపై వైకాపా లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, అతని అనుచరులు దాడికి తెగబడ్డారు. గాలివీడు ఎంపీపీ పద్మావతమ్మ కుమారుడు సుదర్శన్‌రెడ్డి 20 మంది అనుచరులతో కలిసి శుక్రవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారు. ఎంపీపీ ఛాంబర్ తాళం ఇవ్వాలని అడగ్గా.. ఎంపీపీకి మాత్రమే ఛాంబర్ తాళాలు ఇస్తామని ఎంపీడీవో స్పష్టం చేశారు. మాకే ఎదురు చెబుతావా? అంటూ జవహర్‌బాబుపై సుదర్శన్‌రెడ్డి, అతని అనుచరులు ఒక్కసారిగా దాడికి దిగారు. కుర్చీలో నుంచి కిందపడిపోయినా ఆగకుండా కాళ్లతో తన్నుతూ పిడిగుద్దులు గుద్దారు. తీవ్రంగా గాయపడిన ఎంపీడీవో

# వైసీపీకి మరో షాక్..!

## మాజీ ఐఏఎస్ ఇంతియాజ్ రాజీనామా

**సార్వత్రిక ఎన్నికల తర్వాత వైసీపీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. పలువురు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. తాజాగా కర్నూలు జిల్లాకు చెందిన మరో నేత ఆ పార్టీకి రాజీనామా చేశారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ ప్రకటించారు.**

**కర్నూలు :** వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. కర్నూలు జిల్లాకు చెందిన వైసీపీ నేత, మాజీ ఐఏఎస్ అధికారి ఏఎండీ ఇంతియాజ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. రాజకీయాల నుంచి తప్పుకొంటున్నట్టు ఆయన ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతో తాను రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఇంతియాజ్.. వైసీపీలో చేరారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరఫున కర్నూలు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. గత ఎన్నికల్లో హాఫీజ్‌ఖాన్‌ను కాదని ఇంతియాజ్‌కు వైసీపీ టికెట్ ఇచ్చినా ఓటమి తప్పలేదు.ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంతియాజ్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. వైసీపీ కార్యక్రమాల్లో ఆయన ఎక్కడా కనిపించలేదు. ఈ నేపథ్యంలో రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు ఆయన ప్రకటించారు.



**రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన ఇంతియాజ్..**

రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన కర్నూలు జిల్లా వైసీపీ నేత, మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్... 2009 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ఇంతియాజ్..

..2వ పేజీలో

సూర్య



# సామాన్యులకు ఇది కదా కావాల్సింది..

## రాజధాని అమరావతిలో గజం భూమి విలువ ఎంతో తెల్సా..?

**ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాజధాని అమరావతిలో భూముల ధరలు బాగా పెరిగాయి. రియల్ ఎస్టేట్‌కు బూమ్ వచ్చింది. మరి సామాన్యులకు గుడ్ న్యూస్ అందించేలా.. అక్కడ భూముల రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా..**

ఏపీలో ఆరునెలల కిందట టీడీపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఒక్కసారిగా బెలూన్‌కు గాలి ఊదినట్లుగా.. ఏపీలో రియల్ ఎస్టేట్ ఎక్కడికో వెళ్లిపోతుందని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ ఇలా ఒక్కసారిగా గాలి కొడితే బెలూన్లు పేలిపోయినట్లు రియల్ ఎస్టేట్ అమాంతం పెరిగి పడిపోతుంది తప్ప.. దాని వల్ల ఎటువంటి ప్రయోజనం లేదు. అయితే మొదటిసారి అమరావతిని రాజధానిగా ఖరారు చేసినప్పుడు భూముల ధరలు ఫుల్ హైప్‌లోకి వెళ్లగా.. ఇప్పుడు ఆ పరిస్థితి మాత్రం అమరావతి రాజధాని పరిధిలో కనిపించడం లేదు. కానీ అప్పటి పరిస్థితుల దృష్ట్యా భూముల ధరల పెరుగుదలపై.. అమరావతి రాజధాని పరిధిలో రియల్ ఎస్టేట్‌పై ఎంత పెద్ద ఎత్తున ప్రచారం జరిగినా కూడా ఇప్పుడు ఓ క్రమ పద్ధతిలో ముందుకు వెళ్తోంది. సీఆర్డీఏ పరిధిలో మధ్య తరగతికి అందుబాటులోనే ఇంటి ప్లాట్లు ఇప్పుడు లభిస్తున్నాయి. ల్యాండ్ పూలింగ్‌లో సేకరించిన రైతులకు వచ్చిన రిటర్న్ బుల్ ఫ్లాట్స్‌లో ధరలు పెరిగినా కూడా కొనుగోళ్లు, అమ్మకాలతో ఆయా భూముల్లో ఇప్పుడు లావాదేవీలు క్రమంగా పెరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆరు నెలల కిందటితో ఉన్న ధరలతో పోలిస్తే దాదాపు గజం భూమి ధర రెట్టింపు అయినా.. కానీ సముచితమైన ధరల్లోనే ఉన్నాయని రియల్ ఎస్టేట్ మార్కెట్ నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం సిఆర్డీఏ రాజధాని గ్రామాల పరిధిలో 45 వేలకు పైగా గజం ఉంది. ఇక ప్రాంతాన్ని బట్టి ధరలు హెచ్చుతగ్గులు ఉన్నాయి. ఇటీవల



కూటమి ప్రభుత్వం రాజధాని నిర్మాణ సంస్థలతో భేటీలు అవ్వడం.. పనులు ప్రారంభించి అంశంపై కసరత్తు చేస్తూ ఉండటంతో.. ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది. అమరావతి కోర్ క్యాపిటల్ పనులు జనవరి నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆసియా బ్యాంక్‌తో పాటు ఇతర దేశాల నుంచి సైతం పెట్టుబడులు, ఆర్థిక సాయం కోరుతూ ఉండటంతో ఒకేసారి రాజధానిలో నలభై, యాభై వేల కోట్ల పనులు ప్రారంభం అవుతాయని.. త్వరలోనే భూముల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయం మార్కెట్ వర్గాల నుంచి వ్యక్తం అవుతుంది. మరోవైపు సీఆర్డీఏ పరిధి విస్తరించి పూలింగ్‌లేని ప్రాంతాల్లో గతంలో వేసిన వెంచర్లలో జోరుగా అమ్మకాలు సాగుతున్నాయి. విజయవాడ, గుంటూరు నగరాలు జంట నగరాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. బెజవాడ పశ్చిమ బైపాస్ ఇప్పటికే ప్రారంభానికి సిద్ధంగా ఉండడం.. తూర్పు బైపాస్ నిర్మాణం కోసం ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేయడం.. అలాగే విజయవాడ, గుంటూరు నగరాల్లో ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రత్యేక రూపొందించడంతో సిఆర్డీఏ పరిధి విస్తరించి ఉంది. ఇప్పుడు ఆయా ప్రాంతాల్లో సైతం భూముల కొనుగోళ్లకు సంబంధించి ఎంక్వయిరీలు కూడా పెరుగుతున్నాయి. వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి నిర్మాణాలతో ఒక కొలిక్కి వస్తుందని.. అప్పుడు పూర్తిగా స్వరూపం మారిపోతుందని రియల్ ఎస్టేట్ నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రైవేటు యూనివర్శిటీలు నిర్మాణం పూర్తి కాగా, త్వరలోనే ఆస్పత్రులు, ప్రవేట్ కంపెనీలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నిర్మాణం ఏకకాలంలో జరగనుంది. దీంతో ఉపాధి కోసం వచ్చేవారు పెరుగుతారని ఇవన్నీ పరిశీలిస్తే ఇప్పటికీ సామాన్యులకు అమరావతిలో ఇళ్ల ఫ్లాట్ల ధరలు అందుబాటులో ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం కాకపోయినా కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరలు అమాంతం పెరిగాయి. అయితే త్వరలోనే రాజధాని నిర్మాణం పనులు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఇప్పుడున్న గజం భూమి ధరకు మరో రెండు, మూడింతలు పెరిగే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు రియల్ ఎస్టేట్ నిపుణులు.

### ‘మాకే ఎదురు చెబుతావా?’ గాలివీడు ఎంపీడీవోపై

# వైకాపా నేత దాడి

**(మొదటిపేజి తరువాయి)** జవహర్‌బాబును పోలీసులు రాయచోటి ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు సుదర్శన్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని ఎస్పీ కార్యాలయానికి తరలించారు. దాడిలో పాల్గొన్న అతని అనుచరుల కోసం గాలిస్తున్నారు. తనపై దాడి జరిగిన తీరును ఎంపీడీవో జవహర్‌బాబు మీడియాకు వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. “గది తాళాలు ఇవ్వనందుకు వైకాపా నాయకుడు సుదర్శన్ రెడ్డి, ఆయన 20 మంది అరుచరులు నన్ను విచక్షణారహితంగా కొట్టారు. అడ్డొచ్చిన నా మేనల్లుడిని కూడా కొట్టారు. దాడి తర్వాత అరగంట పాటు కార్యాలయంలోనే ఉన్నారు. ఇవాళ రాత్రిలోగా నన్ను చంపేస్తామని సుదర్శన్ రెడ్డి హెచ్చరించాడు. అతను చాలా సందర్భాల్లో అనుచరులతో వచ్చి ఎంపీపీ గదిలో మద్యం సేవించేవారు. ఇవాళ ఉదయం గది తాళాలు ఇవ్వలేదని మూకుమ్మడిగా దాడి చేశారు. వైకాపా నేతల నుంచి నాకు ప్రాణ హాని ఉంది. ప్రభుత్వం నాకు రక్షణ కల్పించాలి” అని కోరారు.

### మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పించిన

# సీఎం చంద్రబాబు

**(మొదటిపేజి తరువాయి)** అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆయన మరణం బాధాకరమన్నారు. ఆయన దేశానికి అవిశ్రాంతంగా సేవలందించారని కొనియాడారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని.. అనేక పదవులను సమర్థంగా నిర్వహించారని చెప్పారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, తెదేపా ఎంపీలు కేశినేని చిన్ని, శబరి మాజీ ప్రధాని భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

# వైసీపీకి మరో షాక్..



**(మొదటిపేజి తరువాయి)** గ్రూప్ 1లో స్టేట్ టాపర్‌గా నిలిచారు. రాజకీయ అరంగేట్రానికి ముందు ఆయన ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అడిషనల్ చీఫ్ కమిషనర్‌గా పనిచేశారు. గతంలో కృష్ణా జిల్లా కలెక్టర్, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ(సెర్ప్) సీఈవో, మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ తదితర పలు హోదాల్లో పనిచేశారు.

# ఏపీలో కొత్త సీఎస్‌పై ఉత్కంఠ..

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తదుపరి సీఎస్ ఎవరన్నది ఇప్పుడు సర్వత్రా చర్చ నెలకొంది. ప్రస్తుత చీఫ్ సెక్రటరీ నీరాబ్ కుమార్ ప్రసాద్ ఈ నెల డిసెంబర్ 31కు పదవీ విరమణ చేయనున్నారు. వారి తర్వాత ఆ పదవిలో బాధ్యతలు చేపట్టేది ఎవరన్నది ఇప్పుడు ప్రశ్న.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రస్తుత చీఫ్ సెక్రటరీ నీరాబ్ కుమార్ ప్రసాద్ ఈ నెల 31కు పదవీ విరమణ చేయబోతున్నారు. ఇప్పటికే ఆయనకు ఆరు నెలల పాటు పదవీకాలాన్ని పొడిగించడం తో ఇకపై పొడిగించడం వీలు కాకపోవచ్చు. దీంతో తదుపరి సీఎస్ ఎంపిక, రేస్‌లో ఉన్నవారి పేర్లు, వారి బలాబలాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా.. ప్రస్తుత సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ %-% 1987 బ్యాచ్ కు చెందిన అధికారి. ఈ నెల చివర్లో పదవీ విరమణ చేయనుండగా, మరో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి 1992 బ్యాచ్ కు చెందిన బి. రాజశేఖర్ కూడా డిసెంబర్ 31 నే రిటైర్ కానున్నారు. ఈ నేపథ్యంలో, సీఎస్ పదవికి కొత్త వ్యక్తిని నియమించాల్సి ఉంది. అయితే ఈ నియామకం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాజకీయంగా కీలకంగా మారనుంది.

**సీనియార్టీ ప్రకారం రేసులో ఉన్నవారు..** ప్రస్తుతం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో ఉన్న 10 మంది ఐఏఎస్ అధికారులు రేసులో ఉన్నారు. వీరిలో 1988 బ్యాచ్‌కు చెందిన యెర్ర శ్రీలక్ష్మి సీనియారిటీ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. కానీ ఆమెకు సీఎస్ పదవిలో అవకాశం దక్కే అవకాశాలు లేవని వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# ఎల్‌ఈడీ బల్బుల మధ్య చామంతి సాగు..

### యువరైతుకు భారీ లాభాలు.!

అన్నమయ్య జిల్లా పెద్దమండ్యం మండలం కలిచర్లకు చెందిన యువరైతు అబ్దుల్లా మదిలో ఒక వినూత్న ఆలోచన వచ్చింది. చామంతి చెట్టుకు గొడుగు పట్టి దాదాపు 5 ఎకరాల్లో వెచ్చని వాతావరణాన్ని ఏర్పాటు చేశాడు. ఔరంగాబాద్ లో పర్భాని యూనివర్సిటీలో అగ్రికల్చర్ బీఎస్సీ చేశాడు అబ్దుల్లా. ప్రతికూల వాతావరణంలోనూ మొక్క ఎదుగుదల చక్కగా ఉండేలా వినూత్న ప్రయోగం చేశాడు. కలకత్తా లో టిష్యూ కల్చర్ నర్సరీ నుంచి సెంట్ ఎల్లో రకానికి చెందిన 70 వేల చామంతి మొక్కలను తెచ్చి నెలరోజుల కిందట నాటాడు. దీనికోసం కొత్త విధానంతో ముందుకెళ్లాడు. చామంతి దిగుబడి ఆశాజనకంగా ఉండేందుకు చేసిన కొత్త ప్రయత్నం.. ఈ పల్లెటూరులో విద్యుత్ కాంతులను వెదజల్లుతోంది. దాదాపు 4వేల ఎల్‌ఈడి బల్బులు ఏర్పాటు చేసి చామంతికి చలిలోనూ వెచ్చని వాతావరణం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాడు. ఎల్‌ఈడి బల్బుల కాంతి వల్ల చామంతి మొక్కలో కిరణజన్య సంయోగక్రియ రాత్రి పూట జరిగి ఎదుగుదలకు దోహదపడుతుందని చెప్పాడు. ఎకరం చామంతి సాగుకు 2.50 లక్షల రూపాయిలు పెట్టుబడి పెట్టిన అబ్దుల్లా.. మొక్క నాటిన 90 రోజుల్లోపు దిగుబడి వస్తుందన్నాడు. సరైన మెలకువలు పాటిస్తే దాదాపు మూడు నెలల వరకు చామంతి దిగుబడి ఉంటుందని.. ఎకరానికి 5 నుంచి 6 టన్నుల మేర దిగుబడి వస్తుందన్నాడు.

# అల్పపీడనం ఎఫెక్ట్.. నేడు భారీ వర్షాలు!

### మరో 4 రోజులు మరింత చలి

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. బలహీనపడి అల్పపీడనంగా మారింది. దీని ప్రభావంతో తీరం వెంబడి ఈదురుగాలులు వీయనున్నాయి. ఇక రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దీంతో చలిగాలులు మరికాస్త తీవ్రతరం కానున్నట్లు తెలిపింది..

**విశాఖపట్నం, డిసెంబర్ 27:** ఏపీ వాసులకు వాతావరణ కేంద్రం ఊరటనిచ్చే వార్త చెప్పింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. అల్పపీడనంగా



బలహీనపడిందని వెల్లడించింది. అల్పపీడనం మరింత బలహీన పడి ఉపరితల ఆవర్తనంగా కొనసాగుతున్నట్లు పేర్కొంది. దీని ప్రభావంతో కోస్తా తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు విస్తాయని పేర్కొంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురవనున్నాయని వెల్లడించింది. అయితే నెల్లూరు జిల్లాలో మాత్రం భారీ వర్షం కురిసే అవకాశం ముందని వాతావరణ శాఖ వెల్లడించింది. నెల్లూరుతోపాటు పలు జిల్లాలకు భారీ వర్షాలు పొంచిఉన్నట్లు తెలిపింది. గంటకు 65 కిమీ వేగంతో గాలులు విస్తాయని, రాష్ట్రంలోని అన్ని పోర్టులకు వాతావరణ శాఖ మూడో నంబర్ ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. ఈ క్రమంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని తెలిపింది. మరోవైపు తెలంగాణపై కూడా అల్పపీడన ప్రభావం చూపనున్నట్లు తెల్పింది. ఇప్పటికే హైదరాబాద్‌లో పలు చోట్ల చిరుజల్లులు పడుతుండగా.. రాబోయే నాలుగు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో చలి తీవ్రత మరికాస్త పెరిగే అవకాశం ఉందని తెల్పింది. తూర్పు, ఆగ్నేయ దిశ నుంచి తెలంగాణా వైపు శీతలు గాలులు వీస్తున్నాయని, దీంతో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో బలహీనపడిన అల్పపీడన ప్రభావంతో దక్షిణ కోస్తా జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల నేడు (శుక్రవారం) వానలు పడే సూచనలున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాదికి ఇవే చివరి వానలనీ, ఇక వచ్చే ఏడాది ఏప్రిల్ వరకూ భారీ వర్షాలేవీ ఉండబోవని వాతావరణ శాఖ పేర్కొనడం విశేషం. ఈ నెలాఖరు నుంచి చలిగాలుల తీవ్రత పెరిగే అవకాశం ఉందనీ, జనవరి 2వ వారం వరకు ఈ పరిస్థితి కొనసాగుతుందని హెచ్చరించింది. అయితే ప్రస్తుతం వానకాలం ముగిసి, శీతాకాలం కొనసాగుతుంది. సాధారణంగా ఈ కాలంలో వర్షాలు పడవు. కానీ అల్పపీడనం, వాయుగుండం, ఫెంగల్ తుపాన్ వంటి విపత్తులతో ఇప్పటికే పలుమార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విలవిల్లాడింది. ఇకపై ఈ ధోరణి ఉండబోదని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇక వచ్చే వేసవి కాలం వరకూ మోస్తరు వర్షాలు, భారీ వర్షాలు, అల్పపీడనాలు ఉండే అవకాశం లేదని స్పష్టం చేశారు.

# బైక్‌పై హెల్మెట్స్ లేకుండా చిక్కారో..

### అవి కూడా వడ్డింపు.. అదీ లెక్క..

**రోడ్డు ప్రమాదాల నివారణపై విజయవాడ పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. హైకోర్టు హెచ్చరికలతో హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించడంతోపాటు హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధిస్తున్నారు. హెల్మెట్ లేకుండా వాహనం తోలుతూ చిక్కితే.. పెండింగ్ చలానాలు సైతం మొత్తం వసూలు చేస్తున్నారు.**



రోడ్డు ప్రమాదాల నివారణపై విజయవాడ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుట్టారు ట్రాఫిక్ పోలీసులు. దానిలో భాగంగా.. విజయవాడ సిటీలో కొద్దిరోజులుగా స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సిటీ వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తూ హెల్మెట్ వాడకుంటే జరిమానా విధించడంతోపాటు.. వాహనాలు సీజ్ చేస్తున్నారు. పనిలో పనిగా హెల్మెట్ వినియోగంతోపాటు పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపైనా కొరఢా ఝుళిపిస్తున్నారు విజయవాడ ట్రాఫిక్ పోలీసులు. విజయవాడ సిటీ వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. అప్పటికప్పుడు పెండింగ్ చలాన్లు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే.. స్పెషల్ డ్రైవ్ ద్వారా పెండింగ్ చలానాలు, హెల్మెట్ ధరించని వారి నుంచి పెనాల్టీలు వసూలు చేస్తున్నారు. సరైన డాక్యుమెంట్లు లేని వాహనాలను సీజ్ చేస్తున్నారు. ఏపీలో వాహనదారులు హెల్మెట్ నిబంధనను పోలీసులు అమలు చేయకపోవటంపై ఈ మధ్యే హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. హెల్మెట్ వాడకాన్ని పోలీసులు సీరియస్?గా తీసుకోవటం లేదని మండిపడింది. ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకు చాలా మంది హెల్మెట్ లేకపోవటం వల్ల 667 మంది మృతి చెందారని పిటీషనర్ తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించింది. దాంతో.. హెల్మెట్ మస్ట్ రూల్‌ను పక్కాగా అమలు చేసే పనిలో పడ్డారు. హెల్మెట్ రూల్‌ని తప్పనిసరి చేస్తూ స్ట్రిక్ట్‌గా డ్రైవ్ చేపట్టారు. ఓ వైపు అవగాహన కల్పిస్తూనే మరోవైపు జరిమానా విధిస్తున్నారు.

# పొలంలో సేద్యం చేస్తుండగా కనిపించిన వింత వస్తువు..

**ఇక్కడ ఉన్న చిత్రాలలో మీరు చూస్తుంది ఏమిటో గుర్తుపట్టారా.? వాటిని తీక్షణంగా చూడండి. అస్తిపంజరం చేయి.. అలాగే కాలులాగ కనిపిస్తున్నాయి కదా. కానీ అవి అస్తిపంజరం చేయి, కాలు కాదు.. కానీ అవి నేలలో నుంచే వచ్చాయి. సేద్యం చేస్తుంటే రైతులకు కనబడటంతో మొదట భయపడ్డారు. ఆ రైతులు తర్వాత వాటిని తీక్షణంగా చూసి హమ్మయ్యా అనుకున్నారు. ఇంతకీ అవేంటంటే.?**


కడప జిల్లాలోని పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలంలోని ఇడుపులపాయ పొలాలలో రైతులకు కొన్ని అస్తిపంజరంలోని చేయి, కాలు లాంటి భాగాలు కనబడ్డాయి. మొదట వాటిని చూసి రైతులు ఇక్కడ ఏదో జరిగిందని గతంలో ఎవరినో చంపి పాతిపెట్టి ఉంటారేమో అనుకున్నారు. దానికి సంబంధించిన కాలు, చేయి భాగాలు అనుకున్నారు. కానీ వాటిని తీక్షణంగా చూసిన రైతులకు అవేంటో కానీ అర్థం కాలేదు. అవేంటంటే వింత ఆకారంలో వచ్చిన పుట్టగొడుగులు. పొలంలో సేద్యం చేస్తున్న రైతులకు అవి బయటపడటంతో ఒక్కసారిగా వారు కంగుతిన్నారు. కానీ వాటిని తీక్షణంగా పరిశీలించడంతో అవి పుట్టగొడుగులు అని తేలాయి.

# విద్యాశాఖ కీలక నిర్ణయం..

### స్కూల్లో టీచర్ల ఫోటోలు.. నకిలీలకు ఇక చెక్..

**రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే రెగ్యూలర్ టీచర్లకు బదులు కొంతమంది వేరేవారిని పెట్టి పాఠాలు చెప్పిస్తున్న వైనానికి చెక్ పెట్టేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో పోస్టింగ్‌లలో ఉన్న టీచర్ల ఫోటోలను వారి వివరాలతో సహా స్కూల్ ఆవరణ/నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని కొద్దిరోజుల క్రితం పాఠశాల విద్యాశాఖ సర్క్యులర్ జారీ చేసింది .**

కొంతమంది టీచర్ల నిర్వాకంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో కేటాయించిన టీచర్లు వారి ప్లేస్‌లో వాలంటీర్లను నియమించి ఎక్కువ కాలం స్కూల్ మోహం చూడటం లేదు. ఇది ప్రభుత్వ దృష్టికి రావడంతో ఉన్నతాధికారులు ఈ మేరకు అసలు టీచర్లు ఎవరనేది విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు గ్రామస్థులకు తెలిసేలా పాఠశాలల్లో టీచర్ల ఫోటోలు, వివరాలను ప్రదర్శించాలని ఆదేశాలను జారీ చేసింది. రాష్ట్రంలో దాదాపు లక్షకు పైగా ఉపాధ్యాయులు సర్కారు బడుల్లో పని చేస్తున్నారు. కొన్ని స్కూల్స్ లో టీచర్లు దూరం కావడం లేదా ఇతర పనులు చూసుకునేందుకు స్థానికంగా ఉండే వారిని వారి ప్లేస్‌లో నియమించి అసలు టీచర్లు



డుమ్మా కొడుతున్నారు. అంటే సాఫ్ట్ వేర్ లో ప్రాక్సీ లాగా నకిలీ టీచర్లు పని చేస్తున్నారు. వీరికి అసలు టీచర్లు దాదాపు పది వేల రూపాయల వరకు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. లాంగ్ లీవ్ పెట్టలేక ఇలా నకిలీలతో మ్యానేజ్ చేస్తూ మొత్తం జీతం కొట్టేస్తున్నారు కొంతమంది టీచర్లు.. ఎప్పుడో ఒకసారి వచ్చేవాళ్లను గుర్తించక అసలు ఉపాధ్యాయులు ఎవరో స్టూడెంట్స్‌కు తెలియకుండా పోతుంది. రాష్ట్రంలోని రిమోట్ ఏరియాలు అంటే మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. దీంతో తాజా సర్క్యులర్‌తో ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చని స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం భావిస్తోంది. ఇటీవల టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు జరగడం, కొత్తగా నియామకాలు చేపట్టడంతో జిల్లా అధికారులకు ఆయా గ్రామాల్లో ఎవరు పని చేస్తున్నారో కాస్త కన్ఫ్యూజన్ నెలకొంది. పర్యవేక్షణకు వెళ్లిన అసలు ఎవరు, నకిలీ ఎవరు అనేది పట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఫోటో, వివరాలు ప్రదర్శనతో అందరికీ ఒక క్లారిటీ వస్తుందని భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠాశాలలు, గురుకులాలు. కేజీబీవీలలో ఈ ఫోటోల ప్రదర్శన జరుగుతోంది. స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఇతర టీచర్ల ఫోటోలు సేకరించి నోటీస్ బోర్డులో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నారు. కొంతమంది టీచర్ల పాస్ పోటోలు సైతం అంటిస్తున్నారు. మొత్తంగా తమ వ్యక్తిగత పనులు లేదా ఇతర పనుల్లో బిజీ ఉండే టీచర్లకు బాధ్యతను గుర్తు చేసే అవసరం రావడం శోచనీయం. వారి ప్లేస్‌లో వచ్చే నకిలీ టీచర్లకు ఇలా అయినా చెక్ పడుతుందేమో వేచి చూడాలి.

## శ్రీ గండి వీరాంజనేయ స్వామి విశిష్టత

**వేంపల్లి డిసెంబర్27 సూర్య న్యూస్:** గండి క్షేత్రం వైఎస్ఆర్ కడప జిల్లా, పులివెందుల నియోజవర్గం పరిధిలోని రాయచోటి-వేంపల్లె మార్గమధ్యంలో పాపఘ్ని నదీతీరాన







వెలసింది. పాపఘ్నీ నది ఇక్కడ శేషాచలం కొండను చీలుస్తుంది, కొండకు గండి కొట్టింది కాబట్టి ఈ ప్రాంతానికి గండి అని పేరు వచ్చింది. ఇది ప్రసిద్ధిచెందిన వీరాంజనేయ క్షేత్రం, పాపగ్ని నది పడమటి వైపు సుందరమైన పరిసరాల మధ్యలో కొండ మీద నిర్మించబడింది. ఇది ఒక గొప్ప పేరును పొందింది మరియు ఒక వాయు క్షేత్రగా అని పిలవబడుతున్నది.గండి ఆంజనేయ,పాపఘ్ని నది రెండు కొండల మధ్య దక్షిణం నుండి ఉత్తరాన ఈ ప్రాంతానికి వెళుతుంది. ఒక పురాణం ప్రకారం, లార్డ్ రమినా ఈ ప్రాంతాన్ని సందర్శించాడు లంకా నుండి తిరిగి వచ్చే ప్రయాణం, రామా వాయూను స్వాగతించటానికి ఆంజనేయ యొక్క తండ్రి కొండ మీద ఉన్న బంగారు పూల పుష్పగుచ్ఛము వేశారు. ఈ స్థలం నుండి బయలుదేరే ముందు రామ ఆంజనేయుని శిఖరంపై చెక్కబడినది. ఇక్కడ ప్రజలు తమ మరణానపు సమయములో పవిత్ర ఆత్మలకు కనిపిస్తారని నమ్ముతారు. సర్ థామస్ మన్రో, రైతు బ్రిటిష్ గవర్నర్, అతను ఆ లోయ సమీపంలో ఉత్తీర్ణత ఉన్నప్పుడు అది చూడటానికి తగినంత అదృష్టం.గర్భగుడి చుట్టూ ఉన్న రాతి ప్రకాశం ఒకటి 1911 లో ఒక తిరుపతి సేషన్న నిర్మించినట్లు చెప్పబడింది. శ్రావణమాసం నెలలో చాలా మంది భక్తులు ఈ దేవాలయాన్ని సందర్శిస్తారు.

**ఈ ఆలయమునకు చేరుకోవడానికి దారి..** ఇది కడప జిల్లా కడప నగరానికి 55 కిలోమీటర్లు మరియు వేంపల్లి నుండి రాయచోటి మార్గంలో వేంపల్లి నుండి 8 కిలోమీటర్లు దూరంలో ఈ ఆలయం చేరుకోవచ్చు.


## డాక్టర్ మన్మోహన్ సింగ్... మృతి చెందడం వల్లన సంతాపం

**తాళ్ళపూడి డిసెంబర్ 27 సూర్య న్యూస్ :** మన దేశ 13వ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ రాత్రి మరణించడం వలన దేశమంతటా సంతాప దినాలుగా



ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా తహసీల్దార్ అధ్యక్షతన సంతాప సభ కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరిగినది ఆయన మాట్లాడుతూ నిరాడంబర జీవితానికి ఉదాహరణ మరియు సంస్కరణల సారధి అని కొనియాడారు ఏ.యస్.ఓ మాట్లాడుతూ ఆర్థిక మంత్రిగా, కేంద్ర మంత్రిగా,రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, ఐ.యం.ఎఫ్ డైరెక్టర్ గా,ఆసియా అభివృద్ధి బ్యాంక్ డైరెక్టర్ గా, ప్రధాన మంత్రిగా విశిష్ట సేవలు అందించి భారత దేశానికి నూతన ఆర్థిక సంస్కరణలు చేసిన మహానుభావుడు అని ఆర్థిక శాస్త్ర స్టూడెంట్ గా వారిని పూజిస్తాను అని ఇలాంటి మేధావిని దేశం కోల్పోయింది అని అన్నారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ భారతి, ఆర్.ఐ రామ కృష్ణ, మండల సర్వేయర్ సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రగతి విద్య జ్యోతి స్కాలర్ షిప్ చెక్కులు పంపిణీ




**తొండూరు డిసెంబర్ 27 సూర్య న్యూస్:** నియోజకవర్గంలోని, తొండూరు, సింహాద్రిపురం, మండలాల్లోని, మల్లెల, రావులకొలను, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7,8,9 వతరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులకు శుక్రవారం స్కాలర్ షిప్ కింద చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రగతి విద్య జ్యోతి స్కాలర్ షిప్ కింద ప్రతిభ చూపించిన ఎస్సీ ఎస్టీకి చెందిన విద్యార్థులను ఎంపిక చేసి 5000, రూ"చొప్పున అందించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి కనీస వేతనం 26,000 ఇవ్వాలి


**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వర్లు**

**అశ్వాపురం డిసెంబర్ 27 సూర్య న్యూస్:** అశ్వాపురం మండలం ఎమ్మార్వో ఆఫీస్ నందు శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యవర్గ



సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గ్రామపంచాయతీలోని పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, పండగ వేల జీతాలు ఇవ్వక కార్మికుల పస్తులు ఉండాలని ప్రశ్నించినారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికులకు నిధులు మంజూరు చేయాలని, గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవిత బీమా ఇన్సూరెన్స్ కల్పించాలని, పెండింగ్ లో ఉన్న జీతాలు కార్మికుల బ్యాంకు ఖాతాలో వేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీను, సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ ఏఐటియుసి మండల కార్యదర్శి ఎడెల్లి శ్రీను, గ్రామపంచాయతీ కార్మికులు గద్దల శివకృష్ణ, నల్లగట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురండిసెంబర్ 27 సూర్య న్యూస్ :** అశ్వాపురం మండలం, ఆనందపురం గ్రామంలో శుక్రవారం రావులపెంట శ్రీను - దంపతుల కుమారుడు, సంపత్ - భవాని రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలను అందించిన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమం అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెలగని హైమాస్ట్ లైట్లు

### చీకట్లో ప్రమాదాల బారీన ప్రజలు...బాధ్యత మరిచిందెవరు... సమస్య తీర్చేదెవరు..?

### మూడు శాఖల అలసత్వం... అంధకారంలో ప్రజానీకం...

**బూర్గంపాడు డిసెంబర్ 27 సూర్య న్యూస్:** అక్కడ చీకటి కాగానే ఆ ప్రాంతమంతా అంధకారంలో మగ్గిపోతుంది.. అక్కడ నుంచి వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి... అటు పక్కనే దక్షిణ అయోధ్య అని పిలువబడే శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఉండటంతో భక్త సమూహం కూడా రాకపోకలు సాగిస్తుంటుంది. రాత్రి సమయంలో చిమ్మ చీకట్లో మధ్య వాహనదారులు ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనంతటికీ కారణం హైమాస్ట్ వెలుగులు ప్రసరింపక పోవడమేనని చెప్పవచ్చు దీన్ని పరిష్కరించకపోగా.. ఇది తమ బాధ్యత కాదంటూ ఒక శాఖ మరొక శాఖకు తోసేయడం ఇక్కడ విస్మయానికి గురిచేస్తోంది. వివరాలిలా ఉన్నాయి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు వెలగకుండా అలంకార ప్రాయంగా మారాయి. హైమాస్ట్ లైట్లను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చీకటితో ప్రజలకు, వాహనాదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే, ఆర్ అండ్ బీ, మున్సిపల్, గ్రామ పంచాయతీ పోలీసుశాఖ వారు దృష్టిసారించడంలేదనే విమర్శలు





వినిపిస్తున్నాయి. నేషనల్ హైవే వారిని అడిగితే... మున్సిపాలిటికి, మునిసిపాలిటీ వారిని అడిగితే గ్రామ పంచాయతీ అధికారుల బాధ్యత అంటూ దాట వేస్తున్నారు. ఇలా టైం పాస్ చేస్తున్నారే తన లైట్లు వెలిగించే ప్రయత్నం మాత్రం ఎవరూ చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో ప్రమాదం సంభవిస్తేనే ఆ లైట్లు వెలిగిస్తారా అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వస్తున్నాయి. నిమ్మకు నీరు ఎత్తినట్లు అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా హైమాస్ స్తంభం కనిపిస్తూ ఉంది. అధికారులు ఉన్నారా...? లేనట్టా..? అధికారులారా ఇంత నిర్లక్ష్యం తగునా... ఈ ప్రాంతంలో ఏదైనా ప్రమాదం సంభవిస్తే అధికారులు ఇదే ప్రధాన బాధ్యతని గుర్తించండి. ప్రమాదం జరిగితే హడావుడి చర్యలు చేపడితే సరిపోతుందా ఒక్కసారి గుండె మీద చేయి వేసుకొని ఆలోచించాలని మండి పడుతున్నారు. ఆ లైట్ చుట్టూ గుబురుగా చెట్లు పేరుకుపోతే వాటిని గ్రామపంచాయతీ వారు తొలగించారు. కేవలం స్తంభం కనిపించటానికి అంత ఖర్చు చేసి లైట్లు నిర్మాణం చేశారా... వెలిగించే బాధ్యత ఎవరు తీసుకుంటారోనని ప్రజలు నిలదీస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా ఎన్నిసార్లు తెలియజేసిన అధికారులు నిద్రావస్థలో జారుకోవడం కడు శోచనీయం. ఇకనైనా హైమాస్ట్ లైట్లు వెలిగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. కావునా అధికారులు ఇప్పటికైనా స్పందించి హైమాస్ట్ లైట్లు వెలిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**క్రీడాకారులను సత్కరించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్**

**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో డిసెంబర్ 27 సూర్య న్యూస్** యువత క్రీడల్లో రాణించాలని చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ పేర్కొన్నారు. క్రీడలు



దేహదారుద్యానికి, వ్యక్తిత్వ వికాసానికి, ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడగలవ న్నారు. ఇటీవల కర్నూల్ లో జరిగిన రాష్ట్రస్థాయి జావలిన్, డిస్కస్ త్రో క్రీడా పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికైన కుమారి వి భార్గవి, జి నీలిమలను ఎమ్మెల్యే రోషన్ కుమార్ మెడల్ తో సత్కరించారు. జనవరి మొదటి వారంలో జార?ండ్ లో జరిగే జాతీయ స్థాయి క్రీడలలో విజయం సాధించి చింతలపూడి నియోజకవర్గ ఖ్యాతిని ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చిన్ని గోల్డ్ జిమ్ కోచ్ సాయికుమార్, సూరిబాబులను ఎమ్మెల్యే అభినందించారు.

## నేడు మహానందిలో వేలం పాటలు

**మహానంది డిసెంబర్ 27సూర్య న్యూస్:** శ్రీ మహానందీశ్వర స్వామి దేవస్థానం లో నేడు లడ్డు మరియు పులిహోర ప్రసాదం కమిషన్ పద్ధతిలో లైసెన్స్ కొరకు, నందీశ్వర



కంకణములు, వివిధ రకాల లామినేషన్ ఫోటోలు సరఫర కొరకు, రసీదు పుస్తకాలు, ముద్రణ సరఫరా కోసం, అగరబత్తుల విక్రయం కోసం బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు.వేలంలో పాల్గొన దలచిన వారు నేడు నిబంధనల ప్రకారం ఉదయం 11 గంటల నుండి బహిరంగ వేలంలో పాల్గొనవచ్చును అని అన్నారు.

## మన్మోహన్ మరణం పట్ల పులి శ్రీరాములు సంతాపం


**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో డిసెంబర్ 27 సూర్య న్యూస్** భారత ప్రధాని గా విశిష్ట సేవలందించిన మన్మోహన్ సింగ్ మరణం పట్ల కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక మండలి



మాజీ సభ్యులు పులి శ్రీరాములు సంతాపం ప్రకటించారు. అగ్రరాజ్యం తో సహా పలు దేశాలు ఆర్థిక మాంద్యం కోరల్లో చిక్కుకున్నపుడు ఆనాటి ప్రధాని పీవీ నరశింహారావు తో కలసి భారతదేశం లో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పధంలో నడిపారన్నారు.ప్రధాని గా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు తనను కేంద్ర ఉపాధి కార్మిక మంత్రిత్వ శాఖ అనుబంధ త్రైపాక్షిక (త్రిసభ్య) కమిటీ సభ్యునిగా నియమించారని పులి శ్రీరాములు గుర్తు చేశారు.

## కూటమి ప్రభుత్వంపై నిప్పులు జరిగిన వైసిపి నాయకులు

**పామిడి డిసెంబర్ 27 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పగడ్బాలు పలికిన కూటమి ప్రభుత్వం వ్యవహరించిందని వైసీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు



వివరాల్లోకి వెళితే రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు కత్రిమల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీలపై పామిడి పట్టణం నుండి భారీగా బయలుదేరారు ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు అధికారం వచ్చి ఆరు నెలలు కాగానే చార్జీలపై ప్రజలకు పెనుబారం మోపి అంతా చేశామని పగడ్బాలు పలుకుతున్నారు ప్రజలకు మంచి చేసే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీమాత్రమె అన్నారు. రాష్ట్రంలో కరోనా మహమ్మారి వచ్చినా కూడా జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఎక్కడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా పరిపాలన అందించాడు అధికారంలోకి వస్తే జగన్మోహన్ రెడ్డి మాదిరిగా మేము విద్యుత్ ఛార్జీలు పెంచమని ఇప్పుడేమో అధికారం చేపట్టిన తర్వాత ప్రజలపై విద్యుత్ చార్జీలు మూత మోగించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిప్పులు జరిగారు రైతులకు వారి కోసం ప్రాణం ఉన్నంతవరకు పోరాడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైయస్సార్ నగర్ అభివృద్ధి పనులను... పర్యవేక్షించిన ఎన్ఎండి ఫిరోజ్






**నంద్యాల డిసెంబర్ 27 సూర్య న్యూస్ :** పట్టణంలో 38వ వార్డు వైఎస్సార్ నగర్ నందు జరుగుతున్న.జరగబోయే అభివృద్ధి పనులను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ వెళ్లి దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది అనంతరం అక్కడున్నటువంటి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు వాటిని పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే అభివృద్ధి పనులను శరవేగంగా చేస్తున్నామన్నారు ఎలక్షన్ టైం లో ఏవైతే హామీలు ఇచ్చామో వాటన్నిటిని కచ్చితంగా పరిష్కరిస్తామన్నారు అనంతరం అక్కడ15 లక్షల 60 వేలతో జరుగుతున్న డ్రైనేజీ పనులను , 31 లక్షలతో జరగబోయే రోడ్డు పనులను , కరుణామయ స్కూల్ రోడ్డుకు 10 లక్షలు , కచ్చా కాలువలకు 1 లక్ష 82 వేల రూపాయల శాంక్షన్ కావడం జరిగిందని వీటన్నిటినీ త్వరలోనే ప్రారంభించి ప్రజలకు మంచి చేస్తామని తెలియజేశారు అలాగే మిగిలిన రోడ్లు కాలువలు కూడా మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి వాటి కావాల్సిన ఫండ్ ను కూడా రిలీజ్ చేయించుకుని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల సమస్యను పరిష్కరించడానికి ముందుండే ప్రభుత్వమని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేరెడ్డి శివనాగిరెడ్డి, తాటికొండ బుగ్గరాముడు, మరాఠీ సూరి మల్లె పోగు సురేష్, (మేషేక్) కల్కి రాఘవేంద్ర, కసిరెడ్డి ప్రసాద్ రెడ్డి, కోటేశ్వరుడు, శంకర్ దేను నాయక్, సత్యరాజ్ నందం బాబురావు, గుండుపాపుల ఖలీల్, మీసాల లక్ష్మయ్య,పాస్టర్ సురేష్, పాస్టర్ ఏసుపాదం దేరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, సీడ్ కంపెనీ సురేష్ పాస్టర్ ఓబన్న, ఇస్మాయిల్, సుధాకర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

### ఆయన మరణం దేశానికి తీరనీ లోటు...గొప్ప ఆర్థిక సంస్కర్తను దేశం కోల్పోయింది

### మన్మోహన్ సింగ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు

**ఉమ్మడి పశ్చిమగోదావరి డిసెంబర్ 27 సూర్య న్యూస్** భారత దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు విచారం వ్యక్తం చేశారు.. గొప్ప ఆర్థికవేత్త, రాజకీయ నాయకుడు, మానవతవాది.. ఆయన మరణం భారతదేశానికి తీరనిలోటన్నారు. దూరదృష్టి గల రాజనీతిజ్ఞుడు, అణగారిన వర్గాల వారి కోసం నిరంతరం ఆయన పరితపించే వారన్నారు. ఆయన నాయకత్వం దేశ నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. గొప్ప ఆర్థిక సంస్కర్తను దేశం ఈరోజు కోల్పోయింది. యూపీఏ హయాంలో పదేళ్లపాటు మన్మోహన్ సింగ్ దేశానికి సేవలను అందించారుని గుర్తు చేశారు. రాజకీయాల్లో కొంతమంది నేతలు మాత్రమే స్ఫూర్తిగా నిలుస్తారని వారిలో మన్మోహన్ సింగ్ ఒకరన్నారు. ఆయన నిజాయితీ ఎప్పుడు స్ఫూర్తిగా



ఉంటుంది. ఆయన ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డన్నారు. ధైర్య సాహసాలు కలిగిన వ్యక్తి, కఠినమైన రాజకీయ ప్రపంచంలో ప్రత్యేక గౌరవప్రదమైన సున్నిత వ్యక్తిగా, చివరి వరకు కొనసాగారని తెలిపారు. దేశ పాలనలో మన్మోహన్ సింగ్ కీలక పాత్రను పోషించారు.అపార జ్ఞానం, సమగ్రతతో మన్మోహన్ సింగ్ దేశాన్ని నడిపించారు.దేశం పట్ల ఆయనకు కలిగిన అచంచలమైన సద్భావం నిబద్ధత తరతరాలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఉపాధి హామీ,ఆర్.బి.ఐ చట్టం ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే సొంతమని ఆర్థిక మంత్రిగా చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రధానిగా దేశ పరిపాలనలో కీలకపాత్రను పోషించారు. ఆయన కుటుంబ సభ్యులకు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఘన నివాళులు అర్పించిన

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వం

**అశ్వాపురం డిసెంబర్ 27 సూర్య న్యూస్:** అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ భారతదేశానికి రెండు పర్యాయాలు ప్రధానిగా సేవలందించి, ఆర్థిక




మంత్రిగా, ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రధాన సలహాదారులుగా, కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం చైర్మన్ గా, ఆర్.బి.ఐ గవర్నర్గా, యూనివర్సిటీ గ్రాంట్ చైర్మన్గా అత్యున్నత సాయి బాధ్యతలు నిర్వహించి దేశానికి గొప్ప ఆర్థిక సంస్కరణ సేవలందించి గత రాత్రి దివికేగిన మహనీయుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మృతి పట్ల మౌనం పాటించి, ఘన నివాళులు అర్పించిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం సీనియర్ నాయకులు కాదు కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, కిలారి శేషగిరి, తూము పెదరాగవులు, భద్రారెడ్డి, మేకల అంజిబాబు, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, మృగపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘం అభివృద్ధికి కృషి చేయండి




**కొవ్వూరు డిసెంబర్ 27 సూర్య న్యూస్ :** కొవ్వూరు మండలంలో ఉన్న కుమారదేవం ఎత్తిపోతల పథకం అభివృద్ధి చేయడం ద్వారా రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కుమారదేవం ఎత్తిపోతల పథకం సాగునీటి సంఘం అధ్యక్షునిగా గౌరిజాల సురేశ్ గురువారం సాయంత్రం ప్రమాణస్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాకర్ల నారాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు .

### మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్

## మృతి దేశానికి తీరని లోటు

:మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**తుగ్గలి డిసెంబర్27సూర్య న్యూస్** భారత మాజీ ప్రధాని గొప్ప ఆర్థిక సంస్కరణ వేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే



శ్రీదేవమ్మా పేర్కొన్నారు.శుక్రవారం పత్తికొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా చిత్రపటానికి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దేశానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.ఆమె మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణ వేత్తగా,ప్రధానిగా అనేక గొప్ప సంస్కరణలను చేపట్టి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చాడని కొనియాడారు.దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారత్ ను అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలబెట్టాయనుటలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు.డా.మన్మోహన్ సింగ్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని,ప్రధానంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేదలకు జీవనభృతి కల్పించారని తెలిపారు.ఇలా అనేక గొప్ప కార్యక్రమాలను చేపట్టిన మాజీ ప్రధాని ఆర్థికవేత్త డాక్టర్ మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జిట్టా నాగేష్,తుగ్గలి శ్రీనివాసరెడ్డి,రాతన మోహన్ రెడ్డి,తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి,మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### బయ్యారం కేజీబీవీ విద్యార్థులకు...

## స్టడీ మెటీరియల్ పంపిణీ

**మహబూబాబాద్ డిసెంబర్ 27 సూర్య న్యూస్:-** బయ్యారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కాళోజి గుడ్ ఫ్రెండ్స్ వాకర్స్అసోసియేషన్ సభ్యులైన దాతలు తోడేటి




వెంకన్న,మామిళ్ల భాస్కర్, సిహెచ్ సాయికుమార్, సహకారంతో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థినిలకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విని స్టడీ మెటీరియల్ సహాయంతో మంచి మార్కులు సాధించాలని,ఈ సందర్భంగా మొత్తంగా జిల్లాలో ఐదు పాఠశాలలకు స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేసిన గుడ్ ఫ్రెండ్స్ కాళోజి వాకర్స్ అసోసియేషన్ సభ్యులను డిఈఓ అభినందించారు.ప్రత్యేక అతిథి మైస శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి అత్యుత్తమ మార్కులు తీసుకొచ్చి జిల్లాకు పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో దాతలు తోడేటి వెంకన్న,మామిళ్ళ భాస్కర్,నర్సింహా రావు, బయ్యారం ఎమ్ఈఓ దేవేంద్రాచారి, ఏసీజీఈ మందుల శ్రీరాములు,ఎఫ్ ఏ ఓ మహంకాళి బుచ్చయ్య, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్,రిసోర్స్ పర్సన్ ఆగుర్తి సురేష్, ఉపాధ్యాయినిలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కోసం జనం..జనం కోసం జగన్

### సోమందేపల్లి వైస్సార్ సర్కిల్ వద్ద జగన్ కోసం జన ప్రభంజనం

### పులివెందుల నుండి రోడ్డు మార్గాన బెంగళూరుకు వెళ్లిన జగన్

### పల్లె పల్లెలో జగన్ కోసం జై జగనన్న అంటూ మారు మ్రోగుతూ పోటెత్తిన జనం

**సోమందేపల్లి డిసెంబర్ 28 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలో వైయస్సార్ జంక్షన్ వద్ద వైసీపీ అధినేత మాజీ



ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులతో పాటు ఘన స్వాగతం పలికిన మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ దారిపొడువున సమస్యలను తెలుసుకున్న మాజీ సీఎం జగన్, కరతాల ధ్వనులతో స్వాగతం పలుకుతూ పోటెత్తిన కార్యకర్తలు,నాయకులు, అభిమానులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హెలికాప్టర్లో వెళ్లవలసిన మాజీ సీఎం జగన్, వాతావరణం అనుకూలించక పోవడం వలన రోడ్డు మార్గాన పులివెందుల నుండి బెంగుళూరుకు వెల్తున్న తరుణంలో మార్గ మధ్యన పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి వైస్సార్ కూడలీలో జననేత జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలతో కలిసి ఘన స్వాగతం పలికిన అనంతరం జగన్మోహన్ రెడ్డి,




వాహనంలో ఉషాశ్రీచరణ్,బెంగళూరు వరకు వెళ్లినట్లు సమాచారం.వేలాదిమంది కార్యకర్తలు, నాయకులు, అభిమా



నులు, జగన్ కు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, సోమందేపల్లి మండల కన్వీనర్ గజేంద్ర, గ్రామపంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహ



మూర్తి, పుష్పం సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి డీ.సీ అశోక్,పట్టణ అధ్యక్షులు గోవిందమ్మగారి శ్రీనివాసులు,మైనార్టీ నాయకులు ఇమావళి,గుడిపల్లి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా జై జగనన్న జై శంకరన్న అంటూ శంకరన్న వర్గం ఒకవైపు జై జగనన్న జై ఉషమ్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఒకవైపు.నినాదాలు చేసినవైనం తలెత్తింది.మాజీ సీఎం జగన్ సోమందేపల్లి కి రాగానే జగన్ ముందు ఏ వర్గము పనిచేయలేదు. ఒక్కసారిగా జగన్ ను చూడడానికి దూసుకుపోయిన కార్యకర్తలు, నాయకులు,అభిమానులు, వేలాది సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు..

## ఏరుకొల్లులో గ్రామ రెవెన్యూ సదస్సు

**దుత్తలూరు డిసెంబర్ 27సూర్య న్యూస్** దుత్తలూరు మండల పరిధిలోని ఏరుకొల్లు గ్రామ సచివాలయం నందు శుక్రవారం గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో భాగంగా దుత్తలూరు మండల తహశీల్దార్ వై నాగ రాజు మాట్లాడుతూ, ఈరోజు నిర్వహించిన భూ రీ సర్వే సదస్సులో రైతులు, మరియు గ్రామస్తులు పాల్గొని పొలాలకి సంబంధించి అర్జీలు అందజేయడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చిన అర్జీలను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తానని తెలిపారు.అనంతరం 28వ తేదీన బోడవారిపల్లి రైతు భరోసా కేంద్రంలో భూ రీ సర్వే సదస్సు ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న చిన్న మొత్తాలతో ఎక్కువ లాభం:పి ఎం జి..

**మహానందిడిసెంబర్ 27 సూర్య న్యూస్** పోస్టాఫీస్ లో నెల నెలా చిన్న మొత్తంలో దాచుకుని ఎక్కువ లాభం పొందవచ్చునని కర్నూలు రీజనల్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఉపేంద్ర




తెలిపారు. శుక్రవారం నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని మహానంది బి ఓ ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా గ్రామ సుచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పోస్టాఫీస్ లో నెల నెలా తక్కువ సొమ్ము దాచుకుని ఎక్కువ ఆదా పొందవచ్చునన్నారు. అప్పుడే పుట్టిన ఆడపిల్లకు పది సంవత్సరాల లోపు వారికి సుకన్య సమృద్ధి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ ఏంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. తక్కువ ప్రీమియం చెల్లించి ఎక్కువ లాభం పొందవచ్చునన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి పోస్టాఫీస్ అందుబాటులో ఉంటుందన్నారు.అనంతరం నూతనంగా ఎస్ ఎస్ ఏ ఖాతా ను చేసిన చిన్నారికి పాస్ బుక్ ను అందజేశారు. ఈకార్యక్రమంలో సబ్ డివిజన్ ఏ ఎస్ పి సత్యనారాయణ, పార్వతి, పంచాయితీ సెక్రటరీ భాస్కర్,ఎం ఓ లు నరసింహ, రామ శేషిరెడ్డి,బిపిఎంలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో వైసిపి పోరుబాట

**పులివెందుల డిసెంబర్ 27 సూర్య న్యూస్:** విద్యుత్ ఛార్జీలు పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం మానుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి, అన్నారు. శుక్రవారం పులివెందులలో నిర్వహించిన వైసిపి విద్యుత్ చార్జీల పెంపు పోరుబాట కార్యక్రమ ర్యాలీలో ఎంపీ




అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి పులివెందులలోని విద్యుత్ శాఖ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కడప ఎంపీ అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆయన అన్నారు.

### మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**తాళ్ళపూడి డిసెంబర్ 27 సూర్య న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 28వ తేదీన స్థానిక సొలస దమయంతి సత్యనారాయణ కళ్యాణ మండపంలో




"ఉచిత మెగా హెల్త్ క్యాంప్" ఏర్పాటు చేయడమైనది సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిను మానవత గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్ధన్ రావు, మానవత గౌరవ డైరెక్టర్ గోకవరపు బాబులు చేతుల మీదుగా మానవత టీమ్ సభ్యులు పాల్గొని ఆవిష్కరించారు. %+హా% హాస్పిటల్, రాజానగరం వారి సౌజన్యంతో 30 మంది ప్రముఖ వైద్యులచే ఉచితముగా టెస్టులు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితముగా మందుల పంపిణీ చేపడుతున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని తాళ్ళపూడి పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు సింహాద్రి జనార్ధన్, గోకవరపు బాబులు మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, స్త్రీలకు గర్భాశయ, రొమ్ము పరీక్ష, స్త్రీ, పురుషలకు ఉదర పరీక్షలు, ఊపిరితిత్తుల ఎక్స్ రే, గుండె పరీక్షలు, చర్మ వ్యాధులు, కిడ్నీ వ్యాధులు, మూత్రకోశ వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు, కంటి, నరాలు, ఎముకలు, కీళ్లు, దంత పరీక్షలను ఉచితముగా నిర్వహిస్తున్నారని, ఇంతటి పెద్ద వైద్య శిబిరం నిర్వహించడం ఇదే మొదటిసారి అని అన్నారు ఈ కార్యక్రమంలో అంకెం సురేష్, సింహాద్రి జనార్ధన్, గోకవరపు బాబులు, సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతరావు, పెమ్మాడి దుర్గాప్రసాద్, మాదవరపు రామచంద్రం, తుంపూడి నాగభూషణగుప్తా, గంధం మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా నిత్య వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం







**హిందూపురం డిసెంబర్ 27 సూర్య న్యూస్** చిలవత్తూర్ మండల సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక జర్నలిస్ట్ వేణు గోపాల్ కూతురు జి.సాహితి జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వేణు గోపాల్ మాట్లాడుతూ ఇలాంటి అవకాశం ఆ భగవంతుడు ఇచ్చినందుకు ఇంత సంతోషంగా గర్వపడుతున్నాను ఇలాంటి వృద్ధాశ్రమానికి నా వంతు సాయం చేయడంలో ఇంకా ముందు రాబోవు రోజుల్లో ఇంకా ఎంతో సంతోషంగా ఇలాంటి అన్నదానం కార్యక్రమాలు మరెన్నో చేసే విధంగా ఆ భగవంతుడు ఆశీస్సులు మాపై ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రిపోర్టర్ వేణుగోపాల్ భార్య గంగాదేవి, సాహితి, లోషిత్, అభి, సాయికుమార్, మూర్తి, గంగోత్రి, సోను, శిల్ప, ఆశ్రమం వారు మోహన్, సందీప్, అను శ్యామలమ్మ, తదితరులు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# అక్రమ అరెస్టుకు మేము భయపడం

### మనోజ్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటాం

**పాడేరు డిసెంబర్ 27సూర్య న్యూస్:** ఇటీవల కొయ్యూరు ఏపీ ఆర్ స్కూల్లో పదవ తరగతి చదువుతూ మృతి చెందిన మనోజ్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయమని అడిగితే



అరెస్టు చేయడం అన్యాయమా...? అని ప్రశ్నించారు. మనోజ్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని శాంతియుతంగా నిరసన చేస్తుంటే ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్ ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్ జీవన్ అలాగే మృతుని తండ్రి వంతల సత్యనారాయణ ని పోలీసులు ఈడ్చుకొని వెళ్లి జీపులో పడేసి పోలీస్ స్టేషన్లో తరలించి అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని నిలదీశారు ఇది చాలా బాధాకరమైన చర్య అని పలువురుఆరోపించారు. అరెస్ట్ చేసిన నాయకులను మనోజ్ కుమార్ తండ్రిని వెంటనే విడుదల చేసి మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించి కుటుంబానికి ఇల్లు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆదివాసి గిరిజన సంఘం ఎస్ ఎఫ్ ఐ నేతలు డిమాండ్ చేశారు. న్యాయం జరిగేవరకు ఆ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.గిరిజన హాస్టల్స్ లో విద్యార్థుల మరణాలుఎక్కువయ్యాయనీ, విద్యార్థి మరణాలకు గల కారణాలు క్షేత్రస్థాయి విచారణ జరిపించి గిరిజన ప్రాంతాల్లో గిరిజన విద్యార్థుల మరణాలు అరికట్టాలని డిమాండ్ చేశారు . లేనియెడల రాబోయే కాలంలో ఉద్యమనీ ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా మహిళా అధ్యక్షులిగా కురుసాపార్వతమ్మ



**పాడేరు డిసెంబర్ 27సూర్య న్యూస్:** వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా మహిళా అధ్యక్షులిగా కురుసా. పార్వతమ్మను వైయ్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నుండి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పార్టీ శ్రేణును ఆమెను దుసాల్వ కప్పి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... వైస్ ఎస్ జగన్మోహన్ రెడ్డి నా మీద నమ్మకంతో నాకు ఇచ్చిన పదవిని వమ్ము చేయకుండా నిబద్ధతతో నిర్వహిస్తానని అన్నారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## చంద్రవరంలో పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్‌ల పంపిణీ



**చాగల్లు డిసెంబర్ 27 సూర్య న్యూస్ :** విద్యతోనే సకలం సాధ్యమవుతుందని పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు మోడల్ పేపర్లు ఉపకరిస్తాయని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గంగాధర్ తెలిపారు శుక్రవారం చాగల్లు మండలం చంద్రవరంలో పదవ తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ మోడల్ పేపర్ పుస్తకాలను అందజేసి ఆన్నారు. దాతలు పీజీటీ ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్ ల ఆర్థిక సహకారంతో పంపిణీ చేసారు. పాఠశాల సీనియర్ గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్, యూటీఎఫ్ మండల సహా అధ్యక్షులు సత్తి రాజు పాల్గొన్నారు.

## హెచ్.పి ధనలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



**సి.బెళగల్ డిసెంబర్ 27 సూర్య న్యూస్** మండలంలోని కొండాపురం గ్రామంలో హిందుస్థాన్ పెట్రోలియం వారు నూతనంగా ధనలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ను ప్రారంభించారు. ధనలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం వారు సి.బెళగల్ మండలంలోని గాజుల జగదీష్ మాట్లాడుతూ తుంగభద్ర నది తీర ప్రాంతాల ప్రజలకు నిత్యం పెట్రోల్ డీజిల్ అందుబాటులో ఉండుటకు,హిందుస్థాన్ పెట్రోలియం, ఎస్. ఓ, వెంకటేశ్వర్లు,ఆర్.ఎం, మదన్ రావులు ఎంతో సహకరించారని ఈ అవకాశాన్ని తుంగభద్ర నది తీరా ప్రాంతాలైన గుండ్రేవుల, కొండాపురం, పల్దొడ్డి , ముడుమాల మొదలగు గ్రామాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నది తీర గ్రామాల ప్రజలకు తెలియజేశారు.

## అయ్యప్ప మండలపూజ మహోత్సవం

**జగ్గయ్యపేట డిసెంబర్27 సూర్యన్యూస్** స్థానిక శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శుక్రవారం అయ్యప్ప మండల పూజ మహోత్సవం కన్నుల పండుగగా



జరిగింది.ఈ సందర్భంగా స్వాములు 108 కలిశాలతో నగర సంకీర్తన చేశారు.అయ్యప్ప దేవాలయం దగ్గర నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ప్రధాన విధులలో అయ్యప్ప స్వామి చరణాలు పలుకుతూ దేవాలయంకు చేరుకున్నారు .ఆ కలశాల్లో ఉన్న నీటితో స్వామివారికి అభిషేకం చేస్తారు.సాయంత్రం 4గంటలకు జ్యోతులతో ప్రజ్వాలన తదనంతరం హోమగుండం ,భజన కార్యక్రమం తదనంతరం భిక్ష కార్యక్రమాలు జరిగాయి.వనపులి వాహన అయ్యప్ప సేవాసమితి మరియు ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు మురళీకృష్ణ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని భారీ ర్యాలీ

### - మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి

**బుచ్చిరెడ్డిపాలెం డిసెంబర్ 26 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో



కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలంటూ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ వైయస్సార్ విగ్రహం వద్ద నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ.. పాల్గొన్న నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందించిన కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి నాయకులు. మాజీ ఎమ్మెల్యేప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచినందుకు నిరసన కార్యక్రమం నియోజక



వర్గానికి సంబంధించి బుచ్చిరెడ్డిపాలెం లో ఏర్పాటు చేసుకున్నాం. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల నుంచి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రాత్రి మృతి చెందారు.. గొప్ప మహానుభావుడు. భారత దేశంలోనే ఆర్థిక సంస్కరణకు శ్రీకారం చుట్టి. ప్రధానమంత్రి ఈ విధంగా ఉండాలి అని చేసి చూపించిన వ్యక్తి మన్మోహన్ సింగ్ ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన




అన్నారు. ఈరోజు పార్టీలకు అతీతంగా అందరూ ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. ఈరోజు ఆయన మరణం భారతదేశానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కొవ్వూరులో వైఎస్ఆర్సిపి నాయకుల నిరసన



**కొవ్వూరు డిసెంబర్ 27 సూర్య న్యూస్ :** పట్టణంలో విద్యుత్తు చార్జీల ధరలు పెంచడం పట్ల శుక్రవారం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పోరుబాట కార్యక్రమం నిర్వహించారు 14వ వార్డు బ్రిడ్జిపేట కౌన్సిలర్ చీర అరుణ్ కుమారి, యాసరపు శ్రీనివాసరాజు, చీర వెంకటరమణ, బంగారుబాబు, కార్యకర్తలు, నాయకులు, మహాధర్నగా వెళ్లి విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించి నిరసన తెలిపారు.అనంతరం విద్యుత్ ధరలు తగ్గించాలని ఏఈకి వినత పత్రం అందజేశారు.

## మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య

**నంద్యాల టౌన్ డిసెంబర్ 27సూర్య న్యూస్** భారత మాజీ ప్రధాని గొప్ప ఆర్థిక సంస్కరణ వేత డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటని నంద్యాల కాంగ్రెస్ పార్టీ





నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియా డారు. ఈ సందర్భముగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మనో మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణ వేత్తగా ప్రధానిగా అనేక గొప్ప సంస్కరణలను చేపట్టి అవనికపై భారతదేశ చిత్రపటాన్ని అభివృద్ధి చెందుతున్న ప్రపంచ దేశాల వరుసలో నిలువ పెట్టాడని భారతదేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చాడని కొనియాడారు. భారత దేశంలో విదేశీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం, వీరు చేపట్టిన అనేక ఆర్థిక సంస్కరణలని, అంతేకాక భారతదేశాన్ని సూపర్ పవర్ దేశంగా అభివృద్ధి చెందేందుకు డాక్టర్ మన్మోహన్ సింగ్ కృషి ఎంతైనా ఉందని తెలిపారు. దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా వారు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారత్ ను అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలబెట్టాయనుటలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. డా. మన్మోహన్ సింగ్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, ప్రధానంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేదలకు జీవనభృతి కల్పించారని తెలిపారు. ఇలా అనేక గొప్ప కార్యక్రమాలను చేపట్టిన మాజీ ప్రధాని ఆర్థికవేత్త డాక్టర్ మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీఅధికార ప్రతినిధి ఊ కొట్టు వాసు కాంగ్రెస్ పార్టీ నాయకులు చాబోలు సలాం. ఆనందరావు.అబ్రహం. చెన్నారెడ్డి.వెంకటేస్. రెహిమాను హమీద్ బాలకృష్ణ మా భాష నరసింహులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ వైసీపీ ధర్నా

**జగ్గయ్యపేట డిసెంబర్27 సూర్యన్యూస్ :** విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం కరంట్ ఏడీ ఆఫీస్ వద్ద ధర్నా చేశారు.వైసీపీ



నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ఈసందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ కుటుంబాలు 200 యూనిట్లలోపు కరెంటు వాడుకున్నందుకు గతంలో బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ ఇప్పుడు 200 యూనిట్లలోపు వాడుకున్నా సరే వేలాది రూపాయలు బిల్లులు చెల్లించాలంటూ నోటీసులు ఇస్తున్నారు. బిల్లులు కట్టని వారి ఇళ్లకు వెళ్లి కరెంటు మీటర్లు తొలగిస్తున్నారు. దళిత కాలనీల్లో, వారి జీవితాల్లో చీకట్లు నింపుతున్నారు.చాలీ చాలని జీతాలతో, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న దళితులపై చార్జీల పిడుగు పడేలా ప్రభుత్వ చర్యలున్నాయి. తక్షణమే ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును పునరుద్ధరించాలి, ప్రతి నెలా దాదాపు రూ 600 కరెంటు బిల్లు వచ్చే సాధారణ కుటుంబానికి కూడా కనీసంగా రూ.200కు పైగా అదనంగా బిల్లు వస్తూ దాదాపు రూ.800కు పైగా కట్టాల్సి వస్తోంది అని, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు కరెంటు బిల్లులంటేనే భయపడిపోతున్నారు. దాదాపు35 శాతానికి పైగా అదనపు భారం పడుతుండడంతో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు.అనంతరం కరెంట్ ఆఫీస్ ఎడి కి విద్యుత్ ఛార్జీలు భారంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వినతి పత్రాన్ని ద్వారా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీపీలు, గ్రామ వార్డ్ నెంబర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నాయకులు, పార్టీలోని వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శనగ పంట పరిశీలించిన కర్నూలు అగ్రికల్చర్ ఏడిఏ

**సి.బెళగల్ డిసెంబర్ 27 సూర్య న్యూస్** మండలంలోని పోలకల్ గ్రామంలోని శనగ పంటను కర్నూలు వ్యవసాయ సహాయ సంచాలకులు సాలు రెడ్డి మరియు కర్నూలు జిల్లా వనరుల



కేంద్రం ఏడిఏ ఎం.గిరీష్ ,మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ శనగ పంటను పరిశీలించడం జరిగినది.ప్రస్తుతం శనగ పంటలో ఎండు తెగులు, తుప్పు తెగులు, బూడిద తెగులు గమనించడం జరిగినది.దీని నివారణకు కాంటాఫ్ 2 ml/ liter, కార్బెండేజిం 3%స్రతీ/శ్రీఙ% మరియు 13. 0 .45 లేదా 19.19.19 gr/Liter ద్రావణాన్ని కలిపి పిచికారి చేసుకోవాలని ఏడీఏ తెలిపారు.ఈ విధంగా పిచికారి చేయడము వలన గింజ బాగా ఊరి గట్టి పడటం జరుగుతుంది అని తెలియజేశారు.కర్నూల్ ఏ డి ఏ ఎన్ .సాలు రెడ్డి ప్రస్తుతం జొన్న, మొక్కజొన్న, శనగ పంటలో పాటించవలసిన సస్యరక్షణ చర్యలు మరియు మెలకువలను రైతులకు వివరించారు .ఈ కార్యక్రమంలో AEO, RSK సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

## యువతసంక్రాంతి సంబరాలను... విజయవంతం చేయాలి:ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం డిసెంబర్ 27 సూర్య న్యూస్ :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సంక్రాంతి సంబరాల క్రీడలలో పాల్గొనాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని వేళ్ళ చింతల గూడెం గంటా మధు ఇంటి వద్ద పాత్రికేయులు సమావేశంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు వేళ్ళ చింతల గూడెం గ్రామంలో గోపాలపురం నియోజక వర్గస్థాయిలో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, తెలుగువారి సాంప్రదాయపద్ధతిలో సంక్రాంతి సంబరాలు, ఆటపాటలతో కూడిన సంబరాలను అంగరంగ వైభవంగా విజయవంతం చేయాలని నాయకులను, అధికారులను కోరారు. ఉద్యోగం, ఉపాధి, విద్యను అభ్యసించే విద్యార్థులు బంధువులు, స్నేహితులు దేశం నలుమూలల నుండి వచ్చే వారికి ఈ క్రీడలను చూసి ఆనందించే విధంగా టోర్నమెంట్ లు ఏర్పాటు చేయడం, మంచిది అన్నారు.క్రికెట్ టోర్నమెంట్ లో, కబాడీ వాలీబాల్,



వంటి క్రీడలలో యువత పాల్గొనాలని కోరారు..క్రాంతి సంబరాల క్రీడలలో యువత పాల్గొని శారీరక దారుఢ్యం తో పాటు,ఆరోగ్యంతో, మానసిక ఉల్లాసం, ఉత్సాహం, ఉత్తేజాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సంక్రాంతి సంబరాలలో మహిళలను భాగస్వామ్యం చేసి, ముగ్గుల పోటీలలో పాల్గొనాలని కోరారు. అనంతరం గ్రామంలో కుడి ఇందిరా సాగర్ కాలవ గట్టు ప్రక్కన ఏర్పాటుచేసిన క్రికెట్ క్రీడా ప్రాంగణము, జనవరి 15వ తేదీన జరిగే సంక్రాంతి మహోత్సవాల సందర్భంగా బహిరంగ సమావేశం ప్రదేశాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి. వెంకటరాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగేశ్వరావు నాయక్, మండల తాసిల్దార్ కే అజయ్ బాబు, ఎంపీడీవో బిఎస్ ఎస్ శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, కొర్లపాటి రాము, ముమ్మిడి. వీర వెంకట సత్యనారాయణ,.దుగ్గిరాల రమేష్, యంత్రాప్రగడ మంగారావు, జేష్ట. శ్రీధర్, విల్లూరి రాంబాబు, పరిమి జగదీష్, వేముల నాగరాజు, జ్యేష్ట. శ్రీను, మద్దిపాటి రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 28 డిసెంబర్, 2024

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్
# సేవలు మరువలేనివి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అమానుల్లా**



**హెళగుంద డిసెంబర్ 27సూర్య న్యూస్:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అమానుల్లా అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీకి మన్మోహన్ సింగ్ చేసిన సేవలలో భాగంగా మాట్లాడుతూ 1932 సెప్టెంబర్ 26 లో జన్మించిన మన్మోహన్ సింగ్ ఢిల్లీలోని ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారన్నారు. అలాగే మన్మోహన్ సింగ్ ఆర్థిక వేత్తగా ఎన్నో ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి ఆర్థిక సంక్షోభంలో ఉన్న భారతదేశానికి ఎన్నో సలహా సూచనలు అందించారని అలాంటి వ్యక్తి లేకపోవడం నేడు శోచనీయమని అన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ కు నివాళులు



**జగ్గయ్యపేట డిసెంబర్ 27 సూర్యన్యూస్** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల పట్టణంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ సంతాపాన్ని తెలియ జేశాయి. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి తాతయ్య ఘన నివాళులర్పించారు. జనసేన పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించారు. అలాగే వైసీపీ కార్యాలయంలో ఆపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు,తదితర వైసీపీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను కొనియాడారు.

## విద్యుత్ చార్జీల బాదుడుపై అమలాపురంలో
# వైయస్ఆర్సీపీ పోరుబాట






**అమలాపురండిశంబర్ 27సూర్య న్యూస్ :** విద్యుత్ చార్జీల బాదుడుపై అమలాపురంలో వైయస్ఆర్సీపీ పోరుబాట పట్టారు. శుక్రవారం అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింత అనురాధ ఆధ్వర్యంలో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ , ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయిల్ , కుడుపూడి సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజలపై విద్యుత్ చార్జీల అదనపు భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా, పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అమలాపురం హై స్కూల్ సెంటర్ నుండి ఈదరపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ కు వెళ్లి డీఈ కి వినతి పత్రాన్ని అందజేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణల ఆధ్యుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ కు
# ఘనమైన నివాళి - ఎమ్మెల్యే బి విరుపాక్షి


**కర్నూలు బ్యూరో డిసెంబర్ 26 సూర్య న్యూస్:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరమని, ఆయన ఆర్థిక సంస్కరణల ఆధ్యుడిగా ఎంతో పేరు ప్రఖ్యాతలు




చూరగొన్న మంచి రాజకీయ తత్వవేత్త అని అలాంటి మన్మోహన్ సింగ్ నేడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని కర్నూలు జిల్లా ఆలూరు తాలూకా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఆలూరు లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మాజీప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కేం బ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో ట్రైపోజ్, మరియు ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎం.ఎడి.ఫిల్ చేసి 1982 – 85 సంవత్సరంలో ఆర్బిఐ గవర్నర్గా, 1887లో పద్మ విభూషణ్ పురస్కారం, 1991– 96 నందు ఆర్థిక శాఖ మంత్రిగా, 2005 సంవత్సరంలో సహ చట్టాన్ని తీసుకొచ్చిన ప్రధానిగా, 2005 నందు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి, 2004 2014 నందు భారత ప్రధానిగా అత్యున్నత స్థానాన్ని గడించిన మహానేతగా మన్మోహన్ సింగ్ అంచలంచలుగా ఎదిగారని అలాంటి గొప్ప వ్యక్తి నేడు మన మధ్య లేకపోవడం శోచనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా వైకాపా అధ్యక్షురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్, చిప్పగిరి మండల నాయకులు జూటూరు మారయ్య, వివిధ మండలాల జడ్పిటిసిలు ఎంపీటీసీలు ఎంపీపీలు మండల కన్వీనర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో వైఎస్ఆర్సిపి
# పోరుబాట కార్యక్రమం

**కాకినాడ /జగ్గంపేట బ్యూరో డిసెంబర్ 27 సూర్య న్యూస్** మండల కేంద్రమైన జగ్గంపేట గ్రామంలో వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమం నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ తోట నరసింహం





ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత దేశం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. అనంతరం జగ్గంపేట శివారు కోనేటి దగ్గర నుంచి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ డి ఇ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ తమ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అబద్ధపు వాగ్దానాలపై ప్రజలు పూర్తిగా నష్టపోతున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యంగా విద్యుత్ చార్జి బిల్లులపై ఎటువంటి అదనపు చార్జీలు పెంచమని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు పేద ప్రజలపై పూర్తి భారం మోపుతున్నారన్నారు. తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలంటూ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు తోట రాంజీ , నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు మరియు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

## విరివిగా దాతలు ముందుకు రావాలి.. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు డిసెంబర్ 27 సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలో గల స్థానిక కాఫీ హౌస్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ హౌస్ లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారని ఇప్పటికే అనేకమంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్నారని అన్నారు. అలాగే గత ఆరు నెలలుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం లేనందున కార్యక్రమాలు కొంత కుంటుపడిందని సభ్యుల వినతి మేరకు వెంటనే సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని నూతన కార్యవర్గం ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అంతే కాకుండా పాడేరు,చింతూరు,రంపచోడవరం మూడు ఐటిడిఏ ప్రాంతాలలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు డ్రైవ్ ఉంటుందని ఇప్పటికి 230 కంటే ఎక్కువ లేదని వాలంటీర్ సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ద్వారా సభ్యత్వ నమోదు వేగవంతం చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పోలీసులు, సచివాలయం ఉద్యోగులు, రెవెన్యూ, ఎంపీడీవోలు సభ్యత్వ నమోదుకు ముందుకు రావాలని పిలుపునిచ్చామన్నారు. సేవా దృక్పథం ఉన్నవారందరూ ఇందులో సభ్యత్వం పొందాలని తెలిపారు. ఇప్పటికే 150






వరకు దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా పెట్రన్ సభ్యులుగా కూడా చేరి వారి గౌరవాన్నిదక్కించుకోవాల న్నారు. రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతం చేస్తున్నామని ఏ ఏ ప్రాంతానికి ఏ విధమైన అవసరాలు ఉన్నాయో వాటిని గుర్తిస్తున్నామన్నారు. రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారని ప్రజలందరి సహకారం అవసరమని అన్నారు. డి.ఎస్.పి ప్రమోద్ కుమార్ రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సేవలను అభినందించి వారు ఎప్పుడు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించిన సేవా కార్యక్రమాలకు ముందుంటామని తెలిపారు. పోలీస్ శాఖ తరపున పాడేరు, జి.మాడుగుల, హుకుంపేట పోలీస్ ఉద్యోగులు రక్తదానం చేశారు. డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు. రక్తదాన శిబిరంలో విశేష స్పందన లభించడంతో స్వచ్ఛందంగా ఉపాధ్యాయులు,వైద్య ఉద్యోగులు వాలంటీర్ గా తదితరులు 42 మంది రక్తదానం చేశారు. 42 యూనిట్లు రక్తపు నిలువలు అందాయి. ఈ కార్యక్రమం లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు శాఖ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, ప్రధాన కార్యదర్శి జి గౌరీ శంకర్, కోశాధికారి పి సూర్య రావు, సభ్యులు గంగాభవాని, సుబ్రహ్మణ్యం, సంజీవరావు,టీ ప్రసాద్ నాయుడు,రవి, శ్రీనివాస్, జిసిసి డైరెక్టర్, సభ్యులు బోర్ర నాగరాజు, ఎం మణి, డాక్టర్ రాఘవేంద్ర, కోఆర్డినేటర్ వి లోహితస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని
# భారీ ర్యాలీ- ఎమ్మెల్యే వీరుపాక్షి

**ఆలూరు డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** పట్టణంలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలంటూ ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో అర్





అండ్ బి గెస్ట్ హౌస్ నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ. పాల్గొన్న నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని ఆలూరు విద్యుత్ ఏడిఏ సంతోష్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అప్పటి ప్రతిపక్ష నాయకుడు గా ఉన్నప్పుడు చంద్ర బాబు నాయుడు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ఇప్పుడు ముఖ్యమంత్రి కాగానే ట్రోల్ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని మోసం చేయడం చంద్రబాబు కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల నుంచి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి జయప్రదం చేసినందుకు ధన్యవాదాలన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రాత్రి మృతి చెందారు. గొప్ప మహానుభావుడు. భారత దేశంలోనే ఆర్థిక సంస్కరణకు శ్రీకారం చుట్టి. ప్రధానమంత్రి ఈ విధంగా ఉండాలి అని చేసి చూపించిన వ్యక్తి మన్మోహన్ సింగ్ ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు పార్టీలకు అతీతంగా అందరూ ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. ఈరోజు ఆయన మరణం భారతదేశానికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పెద్దహాతురు ఎంపిటీసీ దేవరాజు,జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ, ఆలూరు ఎంపిపి తనయుడు వీరేష్, అరికేర వీరేష్,వెంకటేష్, భాస్కర్ నాయుడు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వసంతవాడ గ్రామంలో రెవెన్యూ సదస్సు

**ఆత్రేయపురం డిశంబర్ 27 సూర్య న్యూస్ :** రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని వారి భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని తహసిల్దార్ టి రాజేశ్వరరావు



అన్నారు. శుక్రవారం వసంతవాడ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ,గ్రామ సభలో రెవిన్యూ పరమైన సమస్యలు, భూపరమైన సమస్యలు ఇతర సమస్యలపై 17 అర్జీలు నమోదు కాగా సదరు అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం వసంతవాడ గ్రామం నందు ఓసి ఏరియాల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల దేవదాయ శాఖ అధికారి డి.నరేంద్ర కుమార్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపుకు నిరసన

**ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొసాగించాలి**

**నెల్లూరు డిసెంబర్ 27 సూర్య న్యూస్** తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన రూ. 15,485.36 కోట్ల చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలి అని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరు



జిల్లాలో వినూత్నంగా నిరసన ప్రదర్శన చేపట్టారు..ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామి విధంగా చార్జీల పెంపును నిలిపివేయాలి అని కోరారు కూటమి ప్రభుత్వం అమలుపరచిన,విద్యుత్ ఛార్జీల ఫెంపుపై నిరసనగా.. మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ ఆదేశాల మేరకు, "వైస్సార్సీపీ పోరుబాట" కార్యక్రమం రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండల కేంద్రంలో నిర్వించిన మాజీ మంత్రి సమన్వయకర్త కాకాని గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా లోని ముందుగా వై.యస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ నుంచి ర్యాలీ గా బయలుదేరి విద్యుత్ కార్యాలయం వరుకు వెళ్లి ఏ ఈ కి ప్రజలు తరుపున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు లో విద్యుత్ చార్జీల పెంపుపై
# వైసీపీ ఆందోళన


**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 27 సూర్య న్యూస్** పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ ఎమ్మిగనూరు పట్టణంలో శుక్రవారం వైసీపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన




నిర్వహించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుట్ట రేణుక అధ్వారంలో వైసీపీ శ్రేణులు ఆందోళన నిర్వహించడంతో పాటు విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా బుట్ట రేణుక మాట్లాడుతూ ఐదేళ్లు విద్యుత్ చార్జీలు పెంచమని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యుత్ చార్జీలను పెంచారన్నారు. తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించేంత వరకు ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. సూపర్‌సిక్స్ హామీలతో గత ప్రభుత్వం కన్నా మెరుగైన సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందిస్తామని చెప్పి మాట తప్పుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలో రెండు సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపద సృష్టిస్తా అంటే పేదలను పిండుకు తినటమా : ఉప్పాల

**పెడన డిసెంబర్ 27 సూర్య న్యూస్:** పెంచిన 15,485.36 కోట్లవిద్యుత్ చార్జీలు బాదుడు నుతగ్గించాలని, పేద ప్రజల నెత్తిమీద విద్యుత్ చార్జీల భారం మోపటం దుర్మార్గమని, సంపద సృష్టిస్తా అంటూ విద్యుత్ చార్జీలను పెంచడమే సంపద సృష్టించడమా అని పెడన నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి ఉప్పాల రమేష్ (రాము) ప్రశ్నించారు. శుక్రవారం పెడన నియోజవర్గం విద్యుత్ ఛార్జీల బాదులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము ఆధ్వర్యంలో పెడనలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి తోట మూల దగ్గర ఉన్న విద్యుత్ కార్యాలయం వరకు భారీ నిరసన శాంతియుత ర్యాలీ నిర్వహించారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, బాదుడే బాదుడు కార్యక్రమాన్ని చేపట్టి గృహ వినియోగదారులు నెట్టిగిరుస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఓదరగొట్టి ఇప్పుడు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబెట్టారు. కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ, పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి అంటూ నినాదాలు చేస్తూ విద్యుత్ కార్యాలయానికి చేరుకున్నారు.





తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన15,485.36 కోట్ల విద్యుత్ చార్జీల బాధలు వెనక తీసుకోవాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని విద్యుత్ ఛార్జీల పెంపును నిలిపివేయాలని, ఎస్సీ ఎస్టీలకు ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు కొనసాగించాలని, వ్యవసాయ పంపుసెట్లకు వెంటనే కనెక్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ శాఖ ఏఈ ఏడుకొండలరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నో మాయమాటలు చెప్పి సూపర్ సిక్స్ అని, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది ఆరు నెలల్లోనే 6000 కోట్ల పైచిలుకువిద్యుత్ చార్జీలను ప్రజల నెత్తిపై మోపారన్నారు. వచ్చే ఏడాది జనవరిలో మరో 8 వేల కోట్ల పైబడి వినియోగదారుల నెత్తిపై మోపుతున్నారని ఇదీ హేయమైన చర్య అన్నారు. విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే జనవరిలో మరింత ఉధృతం చేస్తామన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన విద్యుత్ రాయి తీని యధావిధిగా కొనసాగిం చాలని, 2 00 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తును అందించాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెగ్గ సంఖ్యలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపీపీ సంఘ మధుసూదన్ రావు, రంగబాబు, ఏడో వార్డు కౌన్సిలర్ కటకం ప్రసాదు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు బందారు మల్లి,కృత్తివెన్ను మాజీ జెడ్పిటిసి రత్నకుమారి, పెనుమలి సర్పంచ్ గరికపాటి రామానాయుడు, నాగబాబు, జయేష్, ముత్యాల నాగేశ్వరరావు, పిన్నింటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సంపద సృష్టించటం అంటే...
# కరెంట్ చార్జీలు పెంచటమా : మాజీ ఎమ్మెల్యేచిర్ల

**రావులపాలెం డిశంబర్ 27సూర్య న్యూస్ :** చంద్రబాబు సంపద సృష్టించటం అంటే కరెంట్ చార్జీలు పెంచటమా మాజీ ఎమ్మెల్యేచిర్ల ధ్వజమెత్తారు.శుక్రవారం రావులపాలెం





వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర నుండి వైఎస్ఆర్సీపీ పోరుబాట చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి , చిర్ల సోమ సుందర్ రెడ్డి , కళా వెంకట రావు విగ్రహాలకు పూలమాలలు వేశారు. అక్కడనుండి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో పాటు బైక్ మీద ర్యాలీగా బయలుదేరి వెళ్లి కొత్తపేట సెంటర్ వద్దకు చేరుకుని ,కార్యకర్తలతో పాటు నడుచుకుంటూ కొత్తపేట ఎలక్ట్రికల్ ఏ డి ఈ ఆఫీస్ వద్దకు చేరుకుని ఏడిఈ కి కరెంట్ బిల్లు తగ్గించడం కోసం రిప్రెజెంటేషన్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 6 నెలల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కరెంట్ బిల్లులు పెంచం అని చెప్పి ఇప్పుడు యూజర్ చార్జెస్ అని బిల్లును పెంచటం ఏమిటి అని ప్రశ్నించారు. దొంగ హామీలు చంద్రబాబు మాకొద్దు బాబు అని ప్లకాడ్లు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం జడ్పిటిసి బోనం సాయిబాబు, రావులపాలెం జడ్పిటిసి కుదుపూడి శ్రీనివాస్, ఆలమూరు కొత్తపేట జడ్పీసీలు, కప్పల శ్రీధర్, శాఖ ప్రసన్నకుమార్, ఇతర మండల ఎంపీపీలు ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జగ్గంపేటలో వై ఎస్ ఆర్ సి పి
# పోరుబాట కార్యక్రమం

**కాకినాడ / సామర్లకోట బ్యూరో డిసెంబర్ 27 సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన జగ్గంపేట గ్రామంలో వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమం నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్



తోట నరసింహం ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత దేశం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. అనంతరం జగ్గంపేట శివారు కోనేటి దగ్గర నుంచి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ డి ఇ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ తమ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అబద్ధపు వాగ్దానాలపై ప్రజలు పూర్తిగా నష్టపోతున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యంగా విద్యుత్ చార్జి బిల్లులపై ఎటువంటి అదనపు చార్జీలు పెంచమని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు పేద ప్రజలపై పూర్తి భారం మోపుతున్నారన్నారు. తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలంటూ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు తోట రాంజీ , నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు మరియు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ సంచాలకులు డేవిడ్ కుమార్ స్వామి
# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆకస్మిక తనిఖీ


**గుంతకల్లు డిసెంబర్ 27 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కు డాఎం ఆర్.డేవిడ్ కుమార్ స్వామి ప్రాంతీయ




సంచాలకులు,కళాశాల విద్య, జోన్ ఐవి,కడప వారు విచ్చేసి, కళాశాలలో జరుగుతున్న రికార్డుల తనిఖీలను పరిశీలించడం జరిగింది. తరువాత కళాశాలలో ప్రిన్సిపల్ డాఎం ఎ.లక్ష్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాల నాక్ "%ూ%" గ్రేడ్ సాధించినందుకు మరియు అటానమస్ హొదాను పొందినందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది కి శుభాకాంక్షలు తెలియజేశారు. అటానమస్ కళాశాలగా అభివృద్ధి సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలను ఈ సభాముఖంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం. ఓబులేసు, ఆలూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాఎం కె. జ్ఞానేశ్వర్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మండల బిజెపి అధ్యక్షులుగా
# ఈ.సుధా నియామకం

**హొళగుంద డిసెంబర్ 26సూర్య న్యూస్:** హొలగుంద మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలుగా ఈ.సుధా ను మండల ఎన్నికల అధికారి నాగరాజుగౌడ్ నియమించారు.




శుక్రవారం స్థానిక ఉరవకొండ మఠంలో బీజేపీ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ నాయకులు చిదానంద అధ్యక్షతన ఈ ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు వారు పేర్కొన్నారు. ఎన్నికల అధికారి నాగరాజు గాడ్ మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు బూత్ అధ్యక్షులు క్రియాశీలక పాత్ర అవసరం ఎంతైనా ఉందన్నారు.బూత్ అధ్యక్షులు పార్టీకి వెన్నెముకలాగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.కూటమిలో బిజెపి కార్యకర్తలకు రావాల్సిన లబ్ది పొందేందుకు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జకణ్ణాచారి, చిదానంద మాజీ మండల అధ్యక్షులు ప్రసాద్, మాజీ ప్రధాన కార్యదర్శి లో మహేష్ ఉలిగన్న జిల్లా మాజీ కిషన్ మోర్చా జనరల్ సెక్రెటరీ రామలింగ, మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ జాంటి వీరేష్, బెనకప్ప బలరాం రెడ్డి రామాంజనేయరెడ్డి, బసవ దుర్గప్ప, శివరాజ్,నందప్ప, తదితర బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కరెంటు చార్జీలు బాదుడు పై వైఎస్ఆర్సీపీ
# పోరుబాట విజయవంతం

**పాడేరు శాసన సభ్యులు మరియు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్య రాస.విశ్వేశ్వర రాజు**

**పాడేరు డిసెంబర్ 27సూర్య న్యూస్:** వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన కరెంటు చార్జీలు బాధుడుపై వైసీపీ పోరుబాట అనే కార్యక్రమం పాడేరులో విజయవంతం అయింది.పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి భారీ ర్యాలీగా విద్యుత్ కార్యాలయంలో చేరుకొని ఎస్ ఇ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మీడియా ముందు మాట్లాడుతూప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు సూపర్ సిక్స్ హామీల అమలు చేస్తామని చెప్పి, అధికారం లో వస్తె విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి అధికారం వచ్చి ఆరు నెలలు కాలంలోనే రెండు సార్లు విద్యుత్ ట్రూప్ చార్జీలు




పేరిట, రెండోసారి రూ 9,412 కోట్ల కరెంటు చార్జీలు పెంచి ఆరు నెలలు కాలంలో రూ 15,485.36 కోట్లు తో రాష్ట్ర ప్రజలకు బారం మోపి ప్రజలకు మోసం చెయ్యడంలో మరోసారి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ గా నిరూపించుకున్నారని అన్నారు, ఆనాడు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు "బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ" అని చెప్పి ప్రస్తుతం రాష్ట్ర ప్రజల దృష్టిలో బాబు ష్యూరిటి వీరబాదుడు గ్యారంటీ అని చెప్పుకునే విధంగా పరిపలిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి , మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ లు, జెడ్పీటీసీలు, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ అర్హత పొందేందుకు రైతు ఫార్మర్
# రిజిస్ట్రీ చేయించుకోవాలి

**కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వెల్లడి**

**ఆత్రేయపురం డిశంబర్ 27సూర్య న్యూస్ :** భూమి ఉన్న రైతులు పీఎం కిసాన్ అర్హత పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ లోచేయించుకోవాలని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే



బండారు సత్యానందరావు అన్నారు. త్వరలో నమోదు కార్యక్రమం మొదల వుతుందని భూమి ఉన్న రైతులు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. రిజిస్ట్రే చేయించుకున్న వారికి రైతుకు ఒక యూనిక్ ఐడి అనేది క్రియేట్ చేయబడుతుందని ఈ నెంబర్ ద్వారానే పీఎం కిసాన్ రైతు పథకానికి అర్హత పొందుతారని సత్యానందరావు తెలియజేశారు.అగ్రికల్చరల్ ఏ.డి.ఈ యమ్.వెంకట రామారావు వాడపాలెం సత్యానందరావు స్వగ్రహానికి విచ్చేసి పై విషయాలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ప్రతినెల రైతులకు సంబంధించిన విషయాలను పొందుపరుస్తూ ముద్రించిన పాడి పంటలు పుస్తకాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు కి అగ్రికల్చర్ ఏడిఏ అందించారు. రైతులకు సంబంధించిన అనేక విషయాలను సత్యానందరావు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా పేరును అన్నదాత సుఖీభవ గా పేరు మార్చిన సంగతే అందరికీ విధితమే..ఈ పథకం పొందాలన్నా కూడా ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా కలిగి ఉండాలని అగ్రికల్చర్ కొత్తపేట ఏడిఈ యమ్.వెంకట రామారావు తెలియజేశారు.ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాల వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం జరుగును. భారత ప్రభుత్వం చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం అగ్రికల్చర్ అసిస్టెంట్ లేదా హార్టికల్చర్ అసిస్టెంట్ అధికారి నమోదు చేయదురు. భూమి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కు కావలిసిన పత్రాలు ఆధార్ కార్డు నకలు,పట్టాదారు పాస్ బుక్ లేదా 1బి అడంగల్ నకలు. మొబైల్ నెంబర్ కి వచ్చే ఓటిపి నెంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ నమోదు అవుతుంది.రైతు తప్పనిసరిగా మొబైల్ ఫోన్ తీసుకుని వెళ్లాలి. జనవరి నెలలో రైతులకు అందించే పీఎం కిసాన్ డబ్బులు జమ కావాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకోవలసినదిగా అగ్రికల్చరల్ ఏడిఏ వెంకట రామారావు కోరారు.ఈ కార్యక్రమంలో గుబ్బల మూర్తి,ఆత్మ ఎ టీ ఎం , యమ్. నాగేశ్వరావు పాల్గొన్నారు.

## సంస్కృతి పాఠశాలను తనిఖీ చేసిన
# మండల విద్యాధికారి

**హిందూపురం డిసెంబర్ 27సూర్య న్యూస్** స్థానిక పట్టణం సత్యనారాయణ పేటలో కరస్పాండెంట్ ఫర్హత్ హుస్సేన్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంస్కృతి




పాఠశాలను ఎంఈఓ గంగప్ప శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలను నిర్వహిస్తున్న యాజమాన్యం ఎంతో క్రమశిక్షణతో నడిపిస్తూ ఉత్తమ విద్యార్థులను తయారు చేస్తుందని అన్నారు.పాఠశాల రికార్డులు పరిశీలించగా స్కూల్ రికగ్నైజేషన్ పరంగా ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. మండల విద్యాశాఖ అధికారి తనఖీ నిర్వహిస్తున్న సమయంలో ఉపాధ్యాయులు ఆర్.యస్.రేఖ, తస్లీమా బాను, మౌనిక, తయ్యబా ఖానం, గీతారాణి , పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు వున్నారు.

## గన్నేరు పుట్టు రెవెన్యూ సదస్సులో
# దరఖాస్తుల వెల్లువ

**పాడేరు డిసెంబర్ 27సూర్య న్యూస్:** అల్లూరి జిల్లా, హుకుంపేట మండలం,గన్నేరు పుట్టు పంచాయితీ లో జరిగిన రెవెన్యూ సదస్సులో భూ సంబంధించిన దరఖాస్తు లు వెల్లువెత్తింది.ఈ కార్యక్రమంలో హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు ముఖ్య అతిథిగా పాల్గొని సదస్సును ఉద్దేశిస్తూ మాట్లాడుతూ...భూ...సమస్యలు పరిస్కార వేదికాయే రెవిన్యూ సదస్సులనీ, చక్కటి పరిష్కారం



అవుతాయని ఆశ భావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రెవిన్యూ అధికార్లకు పట్టాలు మార్పిడి,విభజన,కొత్త పట్టాలు,అటవీ పోడు పట్టాలు,కాఫీ పట్టాలు త్వరితగతిన మంజూరు చేయాలనీ కోరారు.డిప్యూటీ తహశీల్దార్ కృష్ణా రావు మాట్లాడుతూ రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిస్కారం చేస్తామని,2004 ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ప్రకారం భూ...ఆక్రమణలకు పాల్పడితే...6 సంవత్సరాల నుండి 10 ఏళ్ళు కఠిన శిక్షలు విధించేలా ప్రభుత్వం చట్టం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సీతమ్మ, గన్నేరు పుట్టు, చీకుమద్దుల సర్పంచ్ లు సోకేలి కృష్ణా రావు,సూకూరు బొంజన్న దొర, వీ ఆర్ ఓ రమేష్, బాబు,సెక్రటరీ అప్పన్న, సర్వేయర్ లు సంజీవ్ రాజు,సింహాచలం,మహిళ పోలీస్'బేబీశ్యామిలీ,అగ్రికల్చర్ అసిస్టెంట్ గణేష్, డీ ఏ లావణ్య,వీఆర్ పీ లుకొర్ర అప్పారావు, మజ్జి అప్పారావు,మాజీ సర్పంచ్ దూసూరు.కొండబాబు,నాయకులు దూసూరు. కర్రన్న,వైస్ సర్పంచ్ మజ్జి మత్స్య రాజు,వార్డ్ మెంబర్ లు మజ్జి బాబూరావు,పాడి బోడన్న,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి
# పార్టీకి తీరని లోటు

**మాజీ ఎంపీటీసీ కమటం నరేష్**

**అశ్వాపురం డిసెంబర్ 27 సూర్య న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం,అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్




సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మాజీ ఎంపీటీసీ కమటం నరేష్. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ, భారతదేశనికి రెండుసార్లు ప్రధానమంత్రి గా సేవలందించి, ఆర్థిక మంత్రిగా, ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రధాన సలహాదారులుగా, ఆర్.బి.ఐ గవర్నర్గా, యూనివర్సిటీ గ్రాండ్స్ కమిటీ చైర్మన్ వంటి అత్యున్నత సాయి బాధ్యతలు నిర్వహించి దేశానికి గొప్ప ఆర్థిక సంస్కరణలను, సేవలు అందించి గత రాత్రి దివికే గేసిన మహనీయుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండ బత్తుల ఉపేందర్, కొప్పుల శ్రీనివాసరెడ్డి, తోట నాగయ్య, నరసయ్య, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం విద్యుత్ బారాన్ని పెంచి ప్రజలనడ్డి విరుస్తుంది

**మాజీ హెూమ్ మినిస్టర్ వనిత**

**గోపాలపురం డిసెంబర్ 27 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై విద్యుత్తు భారాన్ని మోపి, ప్రజల నడ్డి విరుస్తుందని మాజీ హెూమ్ మినిస్టర్ తానేటి వనిత విమర్శించారు. శుక్రవారం మండలంలోని, నియోజకవర్గ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు వైయస్ రాజశేఖర్ రెడ్డి వై జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. మాజీ హెూం మినిస్టర్ తానేటి వనిత మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని పెంచినకారణంగా సుమారు 15 వేల 485 వేల కోట్ల రూపాయలు ప్రజలపై కరెంటు బిల్లులు చార్జీలు పెంచడం కారణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ హెూమ్ మినిస్టర్ తానేటి వనిత ఆధ్వర్యంలో వైయస్సార్ జంక్షన్ వద్ద గోపాలపురం నియోజకవర్గ,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్తంగా గుడ్డ గూడెం రోడ్ లో





వైయస్సార్ జంక్షన్,జాతీయ రహదారి నుండి కరెంటు ఆఫీస్ వద్దకు పాదయాత్రగా చేరుకొని కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్తు చార్జీలు తగ్గించాలని నిరసన తెలియజేస్తూఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏడీ ఈ రవిశంకర్,కివినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జెడ్పిటిసి కాకులపాటి లలితా శ్రీను, దేవరపల్లి ఎంపీపీ కు వెంకట దుర్గారావు,. దేవరపల్లి మండల వైకాపా అధ్యక్షులు కూసిపూడి సత్యనారాయణ, వెలగా. శ్రీరామ్మూర్తి, పోతిరెడ్డి నాగరాజు, సాలి వేణు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరెంటు చార్జీల బాదుడి పై వైయస్సార్ సిపి పోరుబాట

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 27సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెలల కాలంలో పెంచిన విద్యుత్ బిల్లులు పెంపు తక్షణమే ఉపసంహారంచుకోవాలని డిమాండ్ చేస్తూ వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించి భారీ ర్యాలీతో రామారావు పేట సెక్షన్ 4 విద్యుత్ సబ్ స్టేషన్ను ముట్టడించారు. ఈ సందర్భంగా డివిజన్ ఎలక్ట్రీకల్ సూపరింటేండెంట్ ఇంజనీర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు రేట్లు పెంచమని చెప్పి నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు పెంచడం ఏంటని ప్రశ్నించారు. తమ నాయకుడు జగన్మోహన్రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో 9 గంటలు నిర్వీరామంగా






ఎక్కడా కరెంట్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పేది ఒకటైతే చేసేది మరొకటి అన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారం చెజిక్కించుకుని కేవలం తాను, తన మనుస్యులు బాగుకోసం ఎటువంటి కుట్రకైనా సిద్ధం అవుతారని దీనిలో భాగంగా అమరావతి నిర్మాణం పనులు చేపట్టుతున్నారని ఆరోపించారు. భవిష్యత్ పై చంద్రబాబు, ఆయన మనుష్యులు క్లారిటిగా ఉన్నారని ఎటువచ్చిన ప్రజలకే బాబు పాలన పై క్లారిటి లేదని ఏద్దెవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు.నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి...
# మన్మోహన్ సింగ్‌కు నివాళి

**హిందూపురం డిసెంబర్ 27 సూర్య న్యూస్** భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం.. దేశానికి తీరని లోటు. మన్మోహన్ సింగ్ నాయకత్వం లోనే






భారత్ లో ఆర్థిక సరళీకరణ విధానాలు అమలులోకి వచ్చా యి.. మొదట ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా.. దేశంలో సరళీకరణ మొదలై దేశ స్వరూపాన్ని పూర్తిగా మార్చేసింది.మన్మోహన్ సింగ్ మృదుస్వభావి, మంచి మేధావి, మంచి అడ్మినిస్ట్రేటర్, మానవతా వాది, మాజీ ప్రధాని - మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు. దేశానికి 13 వ భారత ప్రధానిగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పని చేసిన కాలంలో .2004 నుంచి 2014 వరకు - భారత ప్రధానిగా - ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టి - దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన - గనుడిగా ప్రసిద్ధి గాంచారు,1982 నుంచి 85 వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ గా పని చేశారని గుర్తు చేసుకున్నారు ..ఇలాంటి మహనీయులు మన మధ్య భాతికంగా లేక పోయిన - వారు దేశ ప్రజల కోసం అమలు చేసిన సంకరణలు - చేరస్థాయిగా నిలిచి పోతాయి అన్నారు.

## వివాహ శుభకార్యానికి హాజరైన
# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**సుచేత షాలోమ్ కుమార్ నవ దంపతులకు ఆశీర్వచనాలు అందించిన ప్రముఖులు**

**తూర్పుగోదావరి /గోకవరం డిసెంబర్ 27 సూర్య న్యూస్:** కృష్ణుని పాలెం గ్రామంలో కన్నబాబు సోదరుడి కుమార్తె వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ



కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై నూతన దంపతులు సుచేత షాలోమ్ కుమార్ లను ఆశీర్వదించారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ విభాగం జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ ఇంట శుభకార్యక్రమం జరిగితే అది ఊరందరికీ పండగే. ఇందులో భాగంగా ఇంటింటికి శుభలేఖ అందించడంతో 10 వేల మంది ఈ కార్యక్రమానికి హాజరైనారు.హాలోనేన్ బ్రదర్స్ అయిదురు వారి వారి కుటుంబాల సంతానం మొత్తం 11మంది వారందరూ మంచి మంచి చదువులతో రాణిస్తున్నారు. హాలోనెన్ కుటుంబంలో మూడవ తరంలో మొదటిగా శుభ కార్యక్రమం కావడంతో గడపగడపకు శుభలేఖ అందించడం జరిగింది.కన్నబాబు ఇంట శుభ కార్యక్రమమంటే సొంత కుటుంబ కార్యక్రమంగా భావించి, వధూవరులను ఆశీర్వదించి దీవించిన ప్రముఖులు.ఈ కార్యక్రమంలో బంధువులు, రాజకీయ పార్టీలకతీతంగా రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి,నియోజవర్గ స్థాయి మండల స్థాయి నాయకులు, అధికారులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.


## ఐ.ఎం.ఎ. జాతీయ పురస్కారాలు అందుకున్న
# డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ రవి కృష్ణ

**హైదరాబాద్ లో 99 వ ఐ.ఎం.ఎ.జాతీయ మహా సభలలో ప్రదానం**

**డాక్టర్ మధుసూదన రావు కు జీవిత కాల సాధన పురస్కారం**

**డాక్టర్ రవి కృష్ణ కు జ్యోతి ప్రసాద్ గంగూలీ సామాజిక సేవా పురస్కారం**

**నంద్యాల డిసెంబర్ 27 సూర్య న్యూస్** హైదరాబాద్ లో శుక్రవారం మొదలైన భారతీయ వైద్య సంఘం 99 వ జాతీయ మహాసభలలో ప్రదానం చేసిన జాతీయ పురస్కారాల లో





భాగంగా నంద్యాల ప్రముఖ వైద్యులు ఐ.ఎం.ఎ. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ చేసిన మూడు దశాబ్దాల సామాజిక సేవలకు డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలీ స్మారక జాతీయ పురస్కారం అందుకోగా, నంద్యాల ప్రముఖ చెవి ముక్కు గొంతు నిపుణులు డాక్టర్ మధుసూదన రావు మూడు దశాబ్దాలుగా చేసిన వైద్య సేవలకు గుర్తింపుగా ఐ.ఎం.ఎ. జాతీయ జీవిత కాల సాధన పురస్కారం అందుకున్నారు. ఐ.ఎం.ఎ. జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోకన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, నూతన అధ్యక్షులు డాక్టర్ దిలీప్ బన్సాలి ఈ పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించి అభినందించారు. నంద్యాల వైద్యులు జాతీయ పురస్కారాలు అందుకున్న సందర్భంగా రాష్ట్ర ఐ.ఎం.ఎ.అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నంద కిషోర్, డాక్టర్ బోస్, రాష్ట్ర కార్యవర్గం, నంద్యాల వైద్యులు హర్షం వ్యక్తం చేశారు.

## భారత దేశ ఆర్థిక వ్యవస్థ స్ఫూర్తి ప్రదాత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి

**కలెక్టరేట్ మృతికి ఘనంగా నివాళులు**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 27సూర్య న్యూస్:** భారత దేశ ఆర్థిక వ్యవస్థ స్ఫూర్తి ప్రదాత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా మౌనం పాటించి




నివాళులు అర్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి ఘనంగా నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో ప్రభుత్వం ఏడు రోజులు సంతాప దినోత్సవాలు పాటించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులతో
# భూ సమస్యలు పరిష్కారం

**హొళగుంద డిసెంబర్ 26 సూర్య న్యూస్:** రెవిన్యూ సదస్సులతో మండలంలోని పలు గ్రామాల రైతుల భూ సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవచ్చునని డిప్యూటీ తహసిల్దారు




నిజాముద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నాగరకన్వి గ్రామంలో వీఆర్వో సురాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామంలో మిగులు భూములు మరియు వన్ బి అడంగల్ లేదా ఏ ఇతర భూ సమస్యలు ఏర్పడినా వాటిని రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో గ్రామంలోని 9 ఇతర కారణాలతో రైతులు తమకు వినతులు అందించారని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు, దేవాదాయశాఖ అధికారి నరేంద్ర, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ కొలువు సాధించిన విద్యార్థిని
# సన్మానించిన ఎమ్మెల్యే



**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 27 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణ ప్రకాష్ నగర్ 9వ వార్డు లో నివాసము ఉంటున్న ఉడత రాముకి మెగా డీఎస్సీలో టీచర్ కొలువు వచ్చిన సందర్భంగా గతంలో చేసిన సహాయానికి కృతజ్ఞతగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిని 9వవార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అవుట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వారికి ఎమ్మెల్యే శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,14వ వార్డు కౌన్సిలర్ గంధం రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ 8వ వార్డు ఇంచార్జి చక్రి నాయక్, కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వర స్వామి సేవలో పోస్టల్ మాస్టర్ పిఎంజి ఉపేంద్ర

**మహానంది డిసెంబర్ 27 సూర్య న్యూస్** మహానందీశ్వర స్వామి సన్నిధిలో కర్నూలు రీజనల్ పోస్టుమాస్టర్ జనరల్ ఉపేంద్ర పూజలు నిర్వహించారు. శుక్రవారం స్వామి



అమ్మవార్ల దర్శనానికి వచ్చిన ఆయన కు ఆలయ ముఖమండపం వద్ద టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,స్వాగతం పలికారు. అనంతరం శ్రీకాశమేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆనవాయితీ ప్రకారం కళ్యాణ మండపంలో వేదపండితులు నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మల వేదాశీర్వచనం తో దుషాలువ కప్పి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆయన వెంట ఏ ఎస్పీలు సత్యనారాయణ, పార్వతి, పోస్టల్ శాఖ ఉద్యోగులు వెంకటేశ్వర రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయం
# లాభదాయకం


**దేవనకొండ డిసెంబర్ 27 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో తానా శ్రీ శక్తి భవనంలో సే ట్రీస్ ఆధ్వర్యంలో రైతుల సమావేశం నిర్వహించారు. సే ట్రీస్ టెక్నికల్




అధికారి హొమేంద్ర ,సీఐ వంశీనాథ్ మాట్లాడుతూ ప్రజలు పండ్ల తోటల నిర్వహణ, వ్యాధుల నివారణ, మొక్కల పెరుగుదలకు అవసరమైన చర్యలు, మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల వివరాలపై రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని రాబోయే ఎండాకాలంలో నీటి ఎద్దడిని అధిగమించడానికి అవసరమైన జాగ్రత్తలను పాటించాలని అన్నారు.అనంతరం, రీప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు మామిడి, చీని, జామ, అంజూర, టీక్, టెంకాయ, ఎర్రచందనం, మహాగనీ, సీతాఫలం మొదలగు పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే, మొక్కల సంరక్షణకు అవసరమైన కత్తిరింపు కత్తెరలను కూడా ఉచితంగా అందించారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడిన ఆకె రవి కృష్ణ ఐపీఎస్, రైతుల అభివృద్ధి దేశ అభివృద్ధికి బాటలు వేస్తుంది అంటూ సే ట్రీస్ ద్వారా గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సే ట్రీస్ ప్రోగ్రాం మేనేజర్ బి. నారాయణ, ఎంపీటీసీ రూపమ్మ, ఫీల్డ్ సిబ్బంది సుధాకర్, కత్తి మద్దయ్య, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు
# ఘన నివాళులు

**దేవనకొండ డిసెంబర్ 27 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ఘన నివాళులు అర్పించారు . ఆయన కు రెండు నిమిషాలు పాటు మౌనం వహించి ఘన నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన పటానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ సెక్రటరీ రఫీ, జనసేన నాయకులు విశ్రాం తర ఉపాధ్యాయులు ఏ ఉచ్చిరప్ప, రఘునాథ్ మాట్లా డుతూ మన్మోహన్ సింగ్ గొప్ప విద్యావేత్తని భారతదే శానికి ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప మేధావి,ఆయన బాటలోనే మన భారతదేశ అభివృద్ధి జరిగిందని అన్నారు. భారతదేశానికి దివంగత మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు అలాగే మన్మోహన్ సింగ్ భారతదేశానికి ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చారని అన్నారు. వీరు దేశ సంస్కరణలకు మొట్టమొదటి అడుగు వేపి భారతదేశ అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు వీరిద్దరు కృష్ణార్జును లాగ దేశ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు .ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు మల్లికార్జునరెడ్డి శ్రీనివాసులు, భీమేష్, వీరేష్ ఆచారి పొట్లపాడు సుధాకర్ ,శ్రీనివాసులు నేరేడుప్పల రాముడు, వీరయ్య, పంచాయతీ సిబ్బంది ఇనయ్ తుల్లా, రామాంజనేయులు ,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న
# ఎటపాక వైఎస్ఆర్సిపి నాయకులు

**ఎటపాక డిసెంబర్ 27 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో విద్యుత్ సబ్ స్టేషన్ లు ముట్టడిలో భాగంగా రంపచోడవరం నియోజకవర్గంలో గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు మరియు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మరియు అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజల సమక్షంలో విద్యుత్ సబ్టేషన్ను ముట్టడించి, రాష్ట్ర ప్రజల మీద పడ్డ విద్యుత్ భారాన్ని వెంటనే తగ్గించాలని,,, ఎస్సీ ఎస్టీలకు ఇస్తున్నటువంటి 200 యూనిట్ల సబ్సిడీని మళ్లీ తిరిగి పునరుద్ధరించాలని, మరియు కూటము ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం వెంటనే సూపర్ సిక్స్



పథకాలను హామీ చేయాలని, వంటి నినాదాలు చేసి వెంటనే విద్యుత్ చార్జీలను తగ్గించాలని రంపచోడవరం సబ్ స్టేషన్ డిఇ కి ప్రజల సమక్షంలో అనంత బాబు మరియు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, నెల్లిపాక ఎంపీటీసీ బూరం అంజలి ,,జిల్లా కార్యదర్శి, దామెర్ల రేవతి, రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు, శీలం నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి మండల నాయకులు గుడిమల్ల నాగలక్ష్మి మండల మహిళా కార్యదర్శి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# మాదాసి మాదారి కురువలు ఎస్సీలు కాదు

**రాజ్యాంగ విరుద్ధ కులగణన వివరాలు రద్దు పరచండి - మండల దళిత సంఘాల డిమాండ్**

**హొలగుంద డిసెంబర్ 26 సూర్య న్యూస్:** రాష్ట్రంలో బీసీలుగా ఉన్న మాదాసి మాదారి కురువను ఎస్సీలు కాదని అలాంటి వారికి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వటం



రాజ్యాంగ విరుద్ధమని వాటిని వెంటనే కులగణన పరిశీలన కార్యక్రమంలో రద్దు చేయాలని దళిత సంఘాల నాయకులు దుర్గాప్రసాద్ ,భాస్కర్, రమేష్, వీరభద్ర, రామాంజనేయ తదితరులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సమాజంలో అగ్రకులాస్తులుగా ఉండి ప్రతి వ్యాపారంలోనూ మొదటి బోని కురువలు చేయాలని అన్నిట్లోనూ బీసీ కులంలో అగ్రగణ్యులుగా ఉండి , ప్రస్తుతం అధికారుల వద్ద ఒత్తిడి తీసుకోవచ్చు తమకు ఎస్సీలుగా గుర్తించాలని అక్కడక్కడ బెదిరింపులకు పాల్పడుతున్నారని అంతే కాకుండా కులగణన జాబితాలో ఇప్పటికే ఆయా గ్రామాలలోని సచివాలయాలలో జాబితాను విడుదల చేశారని అందులో మాదాసి మాదారి కురువలు ఎస్సీలుగా జాబితాలో పొందుపరచుకోవటం రాజ్యాంగ విరుద్ధమని, అలాంటి తప్పుడు జాబితాలు తయారుచేసిన వారిని వెంటనే శిక్షార్హులు గా గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు బనాయించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే స్థానిక తహసిల్దార్ కె.సతీష్కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. అలాగే రెవెన్యూ అధికారులు విచారణ లేనిదే ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వరాదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు కులగణన జాబితాను పరిశీలించి, తప్పుడు జాబితా తయారు చేసిన వారిపై మరియు ప్రోత్సహించిన వారిపై క్రిమినల్ కోసం బనాయించాలని లేకపోతే దళిత సంఘాల ద్వారా ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, మాల మహానాడు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జక్కా జ్యోతి ఫుడ్ ప్రొడక్ట్స్ ఆధ్వర్యంలో

# వందలమందికి ఉపాధి.. లోగో ఆవిష్కరణ

**ప్రొద్దుటూరు డిసెంబర్ 27 సూర్య న్యూస్** జక్కా జ్యోతి ఫుడ్ ప్రొడక్ట్స్ ఆధ్వర్యంలో వందలమందికి ఉపాధి కల్పించడం సంతోషమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి






నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొర్రపాడు లోని సాల్మెంట్ ఫ్యాక్టరీ పక్కన జక్కా జ్యోతి ఫుడ్ ప్రొడెక్స్ వారి లోగో ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు . జక్కా జ్యోతి ఫుడ్ ప్రొడెక్స్ కార్యాలయాన్ని సందర్శించి పలు రకాల ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉత్పత్తుల తయారీ పరిశ్రమ ప్రొద్దుటూరులో నెలకొల్పి ప్రొద్దుటూరు ప్రజలకు ఉపాధిని కల్పించడం సంతోషకరమన్నారు. జక్కా జ్యోతి ఫుడ్ ప్రొడెక్స్ సంస్థ వారి ఉత్పత్తులను ప్రొద్దుటూరు పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరలలో అందించి వారి మన్ననలు పొంది వ్యాపారాభివృద్ధి చెందాలని వివరించారు. ఈ సందర్భంగా ఆయన సంస్థ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. జాబ్ మేళా కు వచ్చిన మహిళా అభ్యర్థులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత జక్కా పెద్దన్న మాట్లాడుతూ ప్రొద్దుటూరులో శుక్రవారం సుమారు 300 మందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా తాను ఈ సంస్థ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాము మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న జాబ్ మేళా కు ప్రొద్దుటూరు, పరిసర ప్రాంతాల అభ్యర్థుల నుండి విశేష స్పందన వస్తుందని వస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులు సదాశివ, అజయ్, సుబ్బారావు,తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

### తల్లి జయంతి పురస్కరించుకొని

# పేద విద్యార్థులకు భోజనం పంపిణీ

**కావలి డిసెంబర్ 27సూర్య న్యూస్** కావలి వాస్తవ్యులు అందరికీ సుపరిచితులైన జవహర్ భారతి కాలేజ్ విశ్రాంత ఇంగ్లీష్ అధ్యాపకురాలు ఊల గ్లోరీ ఎన్నెట్ జయంతి సందర్భంగా






హైదరాబాదులో ఉంటున్న వారి కుమార్తె స్మిత బోగరాజ్ శుక్రవారం కావలి కచ్చేరిమిట్టలోని మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుచున్న బ్లెస్స్ హోమ్ కు విచ్చేసి వారి తల్లి జయంతి సందర్భంగా పిల్లలకు కేక్ కట్ చేసి స్వీట్లు పంచడమే కాక వారికి చికెన్ బిర్యానీ తో భోజనం మరియు నూతన వస్త్రములు మరియు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్మిత బోగరాజ్ మాట్లాడుతూ పిల్లలు చక్కని క్రమశిక్షణతో కష్టపడి ఇష్టంగా చదువు కోవాలని,చదువే మంచి జీవితాన్ని ఇస్తుందని బాగా ప్రతి విద్యార్థిని చదవాలని హితవు పలికారు.పేదరికం పోవాలంటే చదివే దానికి సోపానమని అన్నారు. చదువుకుంటే అందరి జీవితాలు వెలుగుమయం అవుతుందని సమాజంలో ప్రతి ఒక్కరూ చదువుకొని ప్రయోజకులు కావాలనే ఆశను వ్యక్తపరిచారు.సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తూ క్రమశిక్షణ కలిగి అర్థం చేసుకొని చదువుకోవాలే కానీ బట్టి బట్టే పద్ధతిలో చదవకూడదని అవగాహనతోనే చదువుకోవాలని తెలియజేశారు.సంస్థ వ్యవస్థాపకులు దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ పేదల పిల్లలు పేదరికంలోనే మగ్గకూడదనే ఆశయంతో ప్రతి పేద పిల్లవాడు చదువుకోవాలనే ఆశయంతోనే బ్లెస్స్ హోమ్ ఏర్పడిందని మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రతి పేద పిల్లవాడిని చదివించి సన్మార్గంలో నడిపిస్తూ సమాజానికి మంచి పౌరుడిగా ఇవ్వాలనే ఆశయంతో పనిచేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మీకోసం సంస్థ డైరెక్టర్ ఎం.ఏ.రవికుమార్,సంస్థ కోఆర్డినేటర్ రాచగిరి డానియల్ బాబ్జి.రాజేష్,పాస్టర్ జి సతీష్ కుమార్,చేవూరు చిన్న,వి.జనార్ధన్, జర్నలిస్ట్ శ్రీనివాసులు,గొట్టిపాటి అంకమ నాయుడు,శివ రావులకొల్లు,ఆత్మకూరు శ్రీకాంత్, అడ్వకేట్ శివ,శరత్,ల్యాబ్ టెక్నీషియన్ శివ, కృష్ణ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలే కాదు,కరెంటు బిల్లులు పట్టుకున్న ఏపీలో షాక్

### కరెంటు చార్జీల పెంపుపై కావలి పట్టణంలో వైయస్ఆర్ సీపీ నిరసన ర్యాలీ,

### విద్యతు కార్యక్రమం ముందు ధర్న విద్యుత్ శాఖ ఏ ఈ కి వినతి పత్రం అందజేత

**కావలి డిసెంబర్ 27 సూర్య న్యూస్** ప్రజలపై కరెంటు చార్జీల భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా,కావలి పట్టణంలో వైయస్ఆర్ సిపి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతో నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పండిటి కామరాజు అధ్యక్షతన పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించరు. కావలివ్వ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి





ఉదయగిరి బ్రిడ్జి మీదగా విద్యుత్ శాఖ కార్యాలయం వరకు జరిగిన ఈ ర్యాలీకి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు మద్దతు తో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. కార్యక్రమానికి నాయకత్వం వహించిన వైసీపీ నాయకులు మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు.కూటమి ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే విధంగా చర్యలు తీసుకుంటుందని వారు విమర్శించారు.ఎస్సీ, ఎస్టీ కుటుంబాల పట్ల అన్యాయం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తొలగించబడడంతో వలన, వారికి తీవ్ర ఆర్థిక భారం ఏర్పడిందని చెప్పారు.వ్యవసాయ రంగానికి సహాయం లేకపోవడం: రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం ఎదురుచూస్తు న్నారని, వెంటనే వీటిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కరెంటు చార్జీల పెంపును రద్దు చేయాలి, ప్రభుత్వం ప్రజల భవిష్యత్తు దృష్ట్యా ఈ పెంపును తక్షణమే నిలిపివేయాలి డిమాండ్ చేసారు .ట్రూ అప్ చార్జీల భారం వెనక్కి తీసుకోవాలి: రూ.15,485 కోట్ల చార్జీల భారాన్ని ప్రజలపై మోపడం అన్యాయం. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు పునరుద్ధరించాలి అని కోరారు.ఇది వారి ఆర్థిక స్థిరత్వానికి అనివార్యమన్నారు. వ్యవసాయ పంపు సెట్ల కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలి: రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలి.ఈ ర్యాలీకి సామాన్య ప్రజల నుంచి విస్తృత మద్దతు లభించింది. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ నిరసన వ్యక్తం చేశారు. బిల్లుల పెంపుతో బాధపడుతున్న కుటుంబాలు తమ ఆందోళనను ప్రభుత్వానికి వినిపించేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా మారింది.ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు, వారి సమస్యలకు న్యాయం చేయడంలో వైయస్ఆర్ సిపి ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో అనుబంధ విభాగాల సభ్యులు ఎంపీపీలు, జెట్పిటీసీలు, ఎంపిటీసీలు, సర్పంచులు,అధికార ప్రతినిదులు,కో అప్షన్ మెంబర్లు, కౌన్సిలర్లు, ఇంచార్జులు, సచివాలయ, కన్వీనర్లు, గృహసారదులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ను

# కలిసిన రొద్దం నూతన ఎంపీపీ కురుబ రామాంజనమ్మ ఉజ్జినప్ప

**పెనుకొండ డిసెంబర్ 27 సూర్య న్యూస్** పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం లో గత ఎంపీపీ చంద్రశేఖర్, అకాల మరణంతో కాలి గా ఏర్పడిన స్థానంలో నూతన





ఎంపీపీగా ఎన్నిక కాబడి బాధ్యతలు స్వీకరించిన ఎంపీపీ కురుబ రామాంజనమ్మ ఉజ్జినప్ప, రొద్దం మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు తో కలిసి పెనుకొండలో మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బి నారాయణ రెడ్డి, మారుతి రెడ్డి, రాజారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, సర్పంచ్ లు రూపా, పరమేశప్ప, రామాంజనేయులు, బాలాజీ, రామిరెడ్డి ,గంగాధర, ఎంపీటీసీలు శంకర్ రెడ్డి, శ్రీనివాసులు,వీరేశ్,మనికంఠ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని ఇన్చార్జ్

# దీపిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**హిందూపురం డిసెంబర్ 27 సూర్య న్యూస్** ప్రస్తుత ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీల పై,వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, హిందూపురం నియోజకవర్గ




ఇంచార్జ్ దీపిక వేణు రెడ్డి ఆధ్వర్యంలో, స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండీ ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయం వరకు భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కరెంట్ చార్జీలు వెంటనే తగ్గించాలి అని భారీ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 6,000 కోట్లు బాదుడు మొదలైందని, వచ్చే జనవరి నెల నుండి వినియోగదారుల పై మరో 9,412 కోట్ల భారం మోపేందుకు సిద్ధమయ్యారని, రూపాయలు వందల్లో వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు వేలల్లో వస్తుందని, గతంలో %ంఎ,ర్% కుటుంబాలు 200 యూనిట్ల లోపు కరెంట్ వినియోగిస్తే బిల్లులు చెల్లించే అవసరం లేదని, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని.. వ్యవసాయ పంప్ సెట్లకు వెంటనే కనెక్షన్లు ఇవ్వాలని, ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా కరెంట్ చార్జీల పెంపుని నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల కన్వీనర్లు, వార్డ్ ఇంచార్జులు,పార్టీ అనుబంధ విభాగ నాయకులు, కార్యకర్తలు, వైసిపి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్

### సింగ్ కి విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా నివాళులు

**రాజమహేంద్రవరం సిటీ డిసెంబర్ 27సూర్య న్యూస్:** స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాలలో భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్. మన్మోహన్ సింగ్ గారికి కళాశాల డైరెక్టర్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య, ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్ ప్రసాద్, విద్యార్థులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ముందుగా కళాశాల డైరెక్టర్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ, భారతదేశం ఒక గొప్ప ఆర్థిక వేత్తనీ కోల్పోయిందని, భారతదేశ 13 వ ప్రధానమంత్రిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు ఆర్థిక వేత్తగా ఉంటూ దేశానికి




ఎనలేని సేవలు చేశారని ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో దేశంలో కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతినే మార్చివేశాయని, మన్మోహన్ సింగ్ హయాంలోనే సేల్స్ టాక్స్ స్థానంలో వ్యాట్ టాక్స్ ప్రవేశపెట్టారని దీని ద్వారా భారతదేశం ఆర్థిక పురోగతి చెంది ఆర్థికంగా నిలదొక్కుకున్నదని ఇది దేశ పురోగతికి ఎంతగానో ఉపయోగపడిందని, రెండు పర్యాయాలు ప్రధానమంత్రిగా దేశానికి సేవలు అందించాలని విద్యార్థులకు తెలియజేసినారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం.కే.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్. మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికి తీరని లోటు అని, 1991- 96 వరకు అప్పటి ప్రధానమంత్రి అయిన పీ.వీ.నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన తొలి సిక్కు ఆర్థిక మంత్రి గా రికార్డుల్లోకి ఎక్కారని తెలిపారు, నేటి కాలంలో అందరికీ ఎంతో ముఖ్యమైన ఆధార్ కార్డుల జారీ ఈయన హయాంలోనే జరిగిందని, సామాన్య మానవుని చేతికి పాశు పతాస్త్రం లాంటి సమాచార హక్కుని కల్పించారని విద్యార్థులకు తెలియజేశారు.

# భక్తుల చెంతకే భగవంతుడు గ్రామ శాంతి కోసం ధర్మకార్యం

**గుంతకల్లు డిసెంబర్ 27 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి శాంతి కళ్యాణం 27.12.24 కసాపురం దేవస్థానం నందు మద్దమాంబ దేవాలయం లో ఈరోజు మ.3 గం.లకు భక్తుల చెంతకే భగవంతుడు గ్రామ శాంతి కోసం లోక కళ్యాణార్థం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ మహా వైభవంగా మ.3 గం.లకు సా.5 గం. నుండి స్వామి అమ్మవారి గ్రామ పుర వీధుల్లో బ్రహ్మ రథోత్సవం ఊరేగింపు మహా మహా అద్భుతంగా అందరి సమిష్టిగా సేవలో పాల్గొనడం జరిగిందనిఆలయ అర్చకులు నందకిషోర్ స్వామి, చెన్నకేశవ స్వామి, రాకేష్ స్వామి మాట్లాడుతూ శ్రీమన్నారాయణ అత్యంత భక్తి విశ్వాసాలతో ఆరాధిస్తే విశ్వదారుడు పద్మనాభుడు అయినటువంటి శ్రీమన్నారాయణ అత్యంత భక్తి విశ్వాసాలతో ఆరాధిస్తే చాలు ఇహపర సుఖాలను ఇట్టే ప్రసాదిస్తాడు మంచిని తెలుసుకున్న తెలసిన మంచిని పంచుకుందాం ఆ మహావిష్ణువు ఆర్తుల శరణార్థం దశావతారాలు ధరించాడు ఆ దశావతారాలు ఎత్తిన ప్రతిసారి కూడాను ఆయనని వీడకుండా ఉండేది ఆ సిరులను శ్రీ లక్ష్మీదేవి ఎందుకంటే ఆ నారాయణుడి యొక్క హృదయమే ఆమె స్థానం కాబట్టి నారాయణోడికి ప్రీతికరం అలాగే లక్ష్మీదేవికి కూడా స్వామి ప్రీతికరమని అందులోనూ ఈ శుక్రవారం కావడంతో శ్రీ లక్ష్మీ నారాయణ లను కలిపి మరీ





పూజించటం ఉత్తమమైనది తలారి శకుంతలమ్మ పరుశు రాముడు మాట్లాడుతూ... భక్తుల చెంతకే భగవంతుడు గ్రామ శాంతి కోసం ప్రజలందరి కుటుంబాలలో సుఖసంతోషాలు నెలకొల్పి అష్ట ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈరోజు బ్రహ్మరథం మొట్టమొదటిసారిగా చేయడం జరిగినది. మద్దికేర ప్రజలు పెద్దలందరికీ కూడా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ కమిటీ ద్వారా అందరికీ శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామనీ అన్నారు. గ్రామ పెద్దలు, ప్రజలుమరియు మద్దమాంబ దేవి ఆలయ ధర్మకర్తలు రాజన్న, నీలకంఠ రాయుడు వారి అనుసంధానంతో జైశ్రీరామ్ కమిటీ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ ఆర్ఎస్ఎస్ మాధవ కాలేజ్ అధినేత మాధవ, తిక్కన్న ,ప్రతాప్, చంద్రశేఖర్, వెంకట్రాముడు, రాజశేఖర్, మహిళలు అందరూ సమిష్టి కృషితో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.మీ గ్రామాలలో స్వామి అమ్మవారి కళ్యాణం చేయాలనుకుంటే భక్తుల చెంతకే భగవంతుడు గ్రామ శాంతి కోసం ధర్మకార్యం గ్రామ పెద్దలు ఆలయ వారిని సంప్రదిస్తే 79952 35239 మీ గ్రామాలకు వస్తామని అన్నారు.

సూర్య

శనివారం 28 డిసెంబర్, 2024

# నిస్వార్థ సేవకు నిజమైన గుర్తింపు

**డాక్టర్ హేమలతకు జాతీయ స్థాయి అవార్డు ప్రదానం**

**హైదరాబాద్ వేదికగా అవార్డు అందుకున్న డాక్టర్ హేమలత**

**దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి తరలివచ్చిన వైద్య నిపుణులు**

**అనంత ఉమ్మడి బ్యూరో డిసెంబర్ 27 సూర్య న్యూస్** అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత.జి. జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు.



హైదరాబాద్ లో జరుగుతున్న ఐఎంఏ నాటకాన్-2024 ఉత్సవ్ లో భాగంగా ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోకన్ చేతుల మీదుగా డాక్టర్ హేమలత జాతీయ స్థాయి అవార్డును శుక్రవారం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ మహిళా డాక్టర్ల విభాగం చైర్ పర్సన్ గా ఆమె అందించిన నిస్వార్థ సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని అశోకన్ కోరారు. ఈ అవార్డుకు తనను ఎంపిక చేసినందుకు డాక్టర్ హేమలత అదే వేదికపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ-2025 నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ భానుశాలి, నేషనల్ సెక్రటరీ సర్బారి దత్త, ఐఎంఏ ఏపీ అధ్యక్షుడు డా.నందకిశోర్, సెక్రటరీ డా.సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పాపం ముమ్మాటికీ జగన్‌దే..

**మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ మరియు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పి షణ్ముగం**

**చిత్తూరు డిసెంబర్ 27సూర్య న్యూస్** : జగన్ అసమర్థత, అవినీతి వల్లే విద్యుత్ ఛార్జీలు పెరిగాయని, ఆయన తుగ్లక్ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసీ సెల్ తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపు భారం పాపం ఎవరిదో..? దమ్ముంటే చర్చకు రావాలని జగన్ కు సవాల్ విసిరారు. తన పార్టీ ఉనికి కోసం జగన్ సరికొత్త డ్రామాలు ఆడుతున్నారన్నారు. రూ.17 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం పెంచిందే జగనేనని మండిపడ్డారు. ఆనాడు నువ్వు చేసిన ఒప్పందం ఫలితమే నేడు కరెంటు ఛార్జీలు పెరిగాయన్నారు. ఎన్నికల తరవాత విద్యుత్ ఛార్జీల పెంచాలని ఈఆర్సీకి చెప్పింది నువ్వే కదా..అని జగన్ ను షణ్ముగం నిలదీశారు. జగన్ పాప ఫలితమే ప్రజలపై రూ.17 వేల కోట్లకు పైగా విద్యుత్ ఛార్జీల పెంపు భారం పడిందన్నారు. కళ్లుమూసి పిల్లి పాలు తాగినట్లు... ఇపుడు కరెంట్ ఛార్జీలు పెంచారంటూ జగన్ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జగన్ అవినీతి, అసమర్థత వల్ల రాష్ట్ర ప్రజలపై, డిస్కమ్ లపై రూ.1,29,503 కోట్లు భారం పడిందన్నారు. 5 ఏళ్ల జగన్ దరిద్రపు పాలనలో 9 పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచారని మండిపడ్డారు.

**5 ఏళ్లలో మేం ఎప్పుడూ ఛార్జీలు పెంచలేదు....** ఆరుగాలం శ్రమించే రైతుల నుంచి విద్యుత్ బిల్లుల పేరుతో జగన్ దోపిడికి సిద్ధమయ్యారని షణ్ముగం మండిపడ్డారు. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించారని, దీనిపై అప్పట్లో తాము ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమానికి అడ్డుకట్టవేశారన్నారు. 2014-19లో ఏపీని విద్యుత్ మిగులు రాష్ట్రంగా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని తెలిపారు. ఆ 5 ఏళ్లు ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీ పెంచలేదని, తమ నాయకుడి సమర్థ నాయకత్వానికి నిదర్శనమని తెలిపారు.

**నిజంగా జగన్ తుగ్లకే...** జగన్ చేసిన పాపాలు శాపాలై రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్నాయని షణ్ముగం ఆవేదన వ్యక్తంచేశారు. తప్పులన్నీ చేసేసి ఏమి ఎరుగనట్లు ధర్నాలకు దిగుతున్నాడని మండిపడ్డారు. ఇటీవల రైతుల పేరుతో నిరసన తెలిపాడని, ఇపుడు విద్యుత్ ఛార్జీల పేరుతో మరో జగన్నాటకానికి తెరతీశాడని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో ఇంకెన్నా డ్రామాలు ఆడతాడో చూడాలన్నారు. జగన్ ఎన్ని పిల్లిమొగ్గలు వేసినా.... ప్రజలను ఆయన్ని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ తుగ్లక్ డ్రామాలను ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేశాచేశారు.

**ఆ 11 మందికి కనిపించడం లేదు...** ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చుతోందని తెలిపారు. బాధ్యతలు చేపట్టగానే సీఎం చంద్రబాబునాయుడు 5 ఫైళ్లపై తొలి సంతకాలు చేయడం జరిగింది. 16,437 పోస్టులకు మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నది. అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, ఉచిత ఇసుక, మహిళలకు మూడు సిలిండర్లు అందచేస్తున్నారు . ప్రజలు ఆస్తులను కొట్టేయడానికి జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దుచేశారు. ఛిద్రమైన రహదారులను బాగు చేస్తున్నామన్నారు. పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో రాబోయే సంక్రాంతి నాటికి పల్లెల్లో రోడ్లన్నీ పూర్తి చేయబోతున్నారు. అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని, అది చూసి ఓర్వలేక జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలంతా గుర్తిస్తున్నారని, వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలకు మాత్రం కనిపించడం లేదని మండిపడ్డారు.

## వాసవి క్లబ్ సభ్యులకు సన్మానం

**పీలేరు డిసెంబర్ 27సూర్య న్యూస్** : పీలేరు వాసవి కపుల్స్ క్లబ్ మరియు వాసవి క్లబ్ గ్రేటర్ పీలేరు 2024 వ సంవత్సరంలో డిస్టిక్ట్ %ఎ 211గా% గవర్నర్ గా సోమిశెట్టి సురేష్ బాబు ప్రెసిడెంట్ గా బొగ్గరపు వెంకట సురేష్ అమూరి శివపనేష్ వారు చేసిన సేవల కు గాను శుక్రవారం క్లబ్ సభ్యులు సన్మానించడం జరిగినది.గవర్నర్ గా సోమిశెట్టి సురేష్ బాబు జిల్లాను 2024 సంవత్సరానికి ప్రెసిడెంట్స్ గా బొగ్గరపు వెంకట సురేష్ అమూరి శివ పనేష్ లు 175 కార్యక్రమాలు చేసి పీలేరు క్లబ్బులను జిల్లా లోనే మొదటి స్థానం లో నిలిపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఆమూరి శంకరనాథ్ ట్రెజర బండారు ఉమా మహేష్ డిస్టిక్ V211A క్యాబినెట్ ట్రెజరర్ ఆమూరి మహిధర్, రీజియన్ చైర్ పర్సన్ పామిడి జయచంద్ర, కపుల్స్ క్లబ్ సెక్రటరీ ఆమూరి శంకర్ నాథ్, ట్రెజరర్ బండారు ఉమా మహేష్, సభ్యులు మెతుకు మురళి, రాచపల్లి కృష్ణమూర్తి, పెంజూరి అశోక్, కొత్త కృష్ణమూర్తి, మువ్వల శ్రీధర్, హెరిటేజ్ సుబ్రహ్మణ్యం పాల్గొనడం జరిగినది

**ద్రవిడ యూనివర్శిటీ లో నూతన భవనాలను పరిశీలించిన**

## క డ పి డి వికాస్ మర్మత్

**కుప్పం, డిసెంబర్ 27సూర్య న్యూస్** : కుప్పంలో జనవరి నెల మొదటి వారంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన సందర్భముగా శు క్రవారం కుప్పం ద్రావిడ విశ్వవిద్యాల యములో నూతనంగా నిర్మించి ప్రారంభోత్స వానికి సిద్ధంగా ఉన్న భవనములను, కుప్పం నియోజకవర్గంలోని నిరుద్యోగులకు నిర్వహిం చనున్న నైపుణ్య అభివృద్ధి శిక్షణా తరగతుల ఏర్పాట్లను కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ గారు ఉపకులపతి ఆచార్య దొరస్వామి గారు , రిజిస్ట్రార్ కిరణ్ కుమార్ గారు , డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్యామల గారు మరియు ఇంజనీర్ రఘుపతి గారు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ద్రవిడ యూనివర్శిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పాపం ముమ్మాటికీ జగన్‌దే..

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**శ్రీ సత్యసాయి బ్యూరో డిసెంబర్ 27 సూర్య న్యూస్** జగన్ అసమర్థత,అవినీతి వల్లే విద్యుత్ ఛార్జీలు పెరిగాయని, ఆయన తుగ్లక్ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విద్యుత్ ఛార్జీల పెంపు భారం పాపం ఎవరిదో..? దమ్ముంటే చర్చకు రావాలని జగన్ కు సవాల్ విసిరారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తన పార్టీ ఉనికి కోసం జగన్ సరికొత్త డ్రామాలు ఆడుతున్నారన్నారు. రూ.17 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం పెంచిందే జగనేనని మండిపడ్డారు. ఆనాడు నువ్వు చేసిన ఒప్పందం ఫలితమే నేడు కరెంటు ఛార్జీలు పెరిగాయన్నారు. ఎన్నికల తరవాత విద్యుత్ ఛార్జీల పెంచాలని ఈఆర్సీకి చెప్పింది నువ్వే కదా..అని జగన్ ను మంత్రి నిలదీశారు. జగన్ పాప ఫలితమే ప్రజలపై రూ.17 వేల కోట్లకు పైగా విద్యుత్ ఛార్జీల పెంపు భారం పడిందన్నారు. కళ్లుమూసి పిల్లి పాలు తాగినట్లు... ఇపుడు కరెంట్ ఛార్జీలు పెంచారంటూ జగన్ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జగన్ అవినీతి, అసమర్థత వల్ల రాష్ట్ర ప్రజలపై, డిస్కమ్ లపై రూ.1,29,503 కోట్లు భారం పడిందన్నారు. 5 ఏళ్ల జగన్ దరిద్రపు పాలనలో 9 పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచారని మంత్రి మండిపడ్డారు.

**5 ఏళ్లలో మేం ఎప్పుడూ ఛార్జీలు పెంచలేదు..** ఆరుగాలం శ్రమించే రైతుల నుంచి విద్యుత్ బిల్లుల పేరుతో జగన్ దోపిడికి సిద్ధమయ్యారని మంత్రి సవిత మండిపడ్డారు. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించారని, దీనిపై అప్పట్లో తాము ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.



అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే కార్యక్రమానికి అడ్డుకట్ట వేశారన్నారు. 2014-19లో ఏపీని విద్యుత్ మిగులు రాష్ట్రంగా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని తెలిపారు. ఆ 5 ఏళ్లు ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీ పెంచలేదని, తమ నాయకుడి సమర్థ నాయకత్వానికి నిదర్శనమని మంత్రి తెలిపారు.

**నిజంగా జగన్ తుగ్లకే..** జగన్ చేసిన పాపాలు శాపాలై రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్నాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. తప్పులన్నీ చేసేసి ఏమి ఎరుగనట్లు ధర్నాలకు దిగుతున్నాడని మండిపడ్డారు. ఇటీవల రైతుల పేరుతో నిరసన తెలిపాడని, ఇపుడు విద్యుత్ ఛార్జీల పేరుతో మరో జగన్నాటకానికి తెరతీశాడని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో ఇంకెన్నా డ్రామాలు ఆడతాడో చూడాలన్నారు. జగన్ ఎన్ని పిల్లిమొగ్గలు వేసినా.... ప్రజలను ఆయన్ని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ తుగ్లక్ డ్రామాలను ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేశాచేశారు.

**ఆ 11 మందికి కనిపించడం లేదు...** ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చుతోందని మంత్రి సవిత తెలిపారు. బాధ్యతలు చేపట్టగానే సీఎం చంద్రబాబు నాయుడు 5 ఫైళ్లపై తొలి సంతకాలు చేశారన్నారు. 16,437 పోస్టులకు మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, ఉచిత ఇసుక, మహిళలకు మూడు సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆస్తులను కొట్టేయడానికి జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దుచేశామన్నారు. ఛిద్రమైన రహదారులను బాగు చేస్తున్నామన్నారు. పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో రాబోయే సంక్రాంతి నాటికి పల్లెల్లో రోడ్లన్నీ నిర్మిస్తున్నామన్నారు. అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సీఎం చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని, అది చూసి ఓర్వలేక జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలంతా గుర్తిస్తున్నారని, వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలకు మాత్రం కనిపించడం లేదని మంత్రి సవిత మండిపడ్డారు.

**కులగణలలో తప్పుడు కులాన్ని నమోదు**

## చేయించినా,చేసినా శిక్షార్హులే

**: కురుకుంద మాల గోపాల్**

**ఆలూరు డిసెంబర్ 26 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆయా సచివాలయాలలో కులగణన నోటిఫికేషన్లు విడుదల చేసినందున అందులో తప్పుడు



కులాన్ని కొంతమంది నమోదు చేశారని అలా కులాన్ని తప్పుడుగా నమోదు చేసిన లేదా చేయించిన అలాంటివారు తప్పకుండా శిక్షార్హులు అవుతారని అలాంటి వారిపై క్రిమినల్ కేసులు బనాయించాలని మాల మహానాడు జిల్లా నాయకులు మాల గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని సచివాలయాలలో బహిర్గతం చేసిన కులగణన రిపోర్టు వివరాలలో కొంతమంది కురుబ సోదరులు స్వార్థపూరిత రాజకీయ నాయకుల మాటలు విని మాదాసి మాదారి కురువలుగా ఉంటూనే ఎస్సీలుగా తమ కుల గణన జాబితాలో చూపటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎవరైతే అంటరానితనం అస్పృశ్యతకు గురి అయి గ్రామాలకు దూరంగా ఉంటారో వారిని రాజ్యాంగబద్ధంగా షెడ్యూలు కులాల జాబితాలో రాజ్యాంగంలో చేర్చారని, గ్రామాలలో అన్ని సాంప్రదాయాలను అనుభవిస్తూ కొన్ని కులాల వారు ఈ మధ్యన స్వార్థపూరిత రాజకీయ నాయకుల మాటలు విని మేము ఎస్సీలము, ఎస్టీలము అంటూ బలవంతంగా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు పొందారని, నేడు ఆ జాబితా సచివాలయంలో విడుదల చేయటంతో చిరిగిన వాస్తవ విషయం తెలిసిందని అన్నారు. ఇప్పటికైనా తప్పుడు కుల ధ్రువీకరణ పొందిన అగ్రవర్ణాల వారు వెంటనే ఆ జాబితా నుండి తమ పేర్లు వెనక్కు తీసుకోవాలని లేకుంటే దళిత సంఘము నాయకుల నుండి ఆందోళన తప్పదని అన్నారు. అలాగే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని వెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## మంచి వ్యక్తిత్వమే యువతకు గొప్ప వరం:నిర్మలన్

**హిందూపురం టౌన్ డిసెంబర్ 27 సూర్య న్యూస్** వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో ఆదర్శ పౌరులుగా పరిగణించబడతారని




శ్రీలంక దేశానికి చెందిన ప్రముఖ వక్త నిర్మలన్ పేర్కొన్నారు. స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం పై జరిగిన సెమినార్ కి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. విద్యార్థి యువత సేవా గుణాన్ని పెంపొందించుకొని సమాజానికి తమ వంతు సహాయాన్ని అందించాలన్నారు. డ్రగ్ రహిత సమాజం కోసం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ సేవలను కొనియాడుచూ, ఇటీవల జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికై, పాల్గొన్న కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్, సాయిఅ ర్శితను ప్రత్యేకంగా అభినందించారు. తదనంతరం110 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు యూనిఫామ్, క్యాప్స్,పెన్నుల్ని బహూకరించారు. దాతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రగతి, సీనియర్ అధ్యాపకులు ఎల్. ఆర్.రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. బోజప్ప, డా. ప్రకాష్ రావ్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు పాల్గొన్నారు.

**భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా ప్రజా సమస్యలపై**

## నిరంతరం పోరాడుతా

**బీజేపీలోకి దళితులు, మైనార్టీలు అన్నివర్గాల వారు చేరడం గొప్ప శుభ పరిణామం**

**బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి/ గోకవరం డిసెంబర్ 27 సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటానని, కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందేలా కృషి చేస్తానని విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద గురువారం రాత్రి నిర్వహించిన విలేకరి సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఈ నెల 25 వ తేదీన సీఎండీ ప్రాంగణంలో జరిగిన భారీ బహిరంగ సభలో అగ్ర నాయకుల సమక్షంలో భారతీ య జనతా పార్టీలో కి చేరికలు పండుగలాగా జరిగిం దన్నారు.





రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో దళితులు, ముస్లింలు అన్ని వర్గాలకు చెందిన వారు పార్టీలో చేరటం గొప్ప శుభ పరిణామం అన్నారు. మానవత్వాన్నే ప్రధానంగా తీసుకొని జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల్లో తమకున్న ఆదరణ సేవా కార్యక్రమాలను గుర్తించి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, దగ్గుపాటి పురందేశ్వరి, కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, పార్టీ అగ్రనాయకులు తనను పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. తాను పదివేల మందితో భారతీయ జనతా పార్టీలో చేరతాను అనగానే మొదట్లో పార్టీ నాయకులు ఇంత పెద్ద ఎత్తున ఎలా సాధ్యమవుతుందని ఆశ్చర్యం వ్యక్తం చేశారన్నారు. తాను 30 వేల సభ్యత్వాలు చేయగానే నాయకులు ఎంతో ఆనందం వ్యక్త చేశారన్నారు. సుమారు పదివేల మందితో బీజేపీ లో చేరటం అంటే రాష్ట్ర చరిత్రలో ఎక్కడ జరగలేదన్నారు. ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా ఉందని, ఇక నుంచి పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి విశేష కృషి చేస్తానన్నారు. భారీ బహిరంగ సభకు దాదాపుగా 14 వేలు మంది హాజరు కావడం జరిగిందన్నారు. ఈ సభకు ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛందంగా రావడం తరలివచ్చారన్నారు. విశ్వహిందూ ధర్మం పరిరక్షణ రామసేన సంస్థ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎలాప్పుడు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ప్రాంతం, జిల్లా, రాష్ట్రం అనే తేడా లేకుండా సేవ కార్యక్రమాలను నిర్వహిస్తానన్నారు. అలాగే బీజేపీ కార్యకర్తగా ప్రజా సమస్యల పరిష్కారానికి అలు పెరగని పోరాటం చేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను ప్రజలకు చేరువయ్యేలా పాటుపడతానన్నారు. రాబోయే కాలంలో పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు, మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావ్ శర్మ, కట్టా కళ్యాణ్, బీజేపీ మండల అధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి, ఉంగరాల అది విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిని కాపాడుకుందాం

**పత్తికొండ డిసెంబర్ 27సూర్య న్యూస్** భారతదేశానికి తరతరాల నుండి వస్తున్న ఆచార పరంపరల వల్లనే ప్రపంచంలో భారతదేశానికి విశిష్టమైన స్థానం లభించిందని, మన ఉనికికి కారణమైనటువంటి సంస్కృతిని కాపాడుకోవలసిన బాధ్యత ఈ దేశ పౌరులందరిపై ఉన్నదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా వారు ప్రసంగించారు. ప్రముఖ రంగస్థల కళాకారుడు పాయసం పెద్ద రంగారెడ్డి



చేసిన సంగీతోపన్యాసం భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు అమరావతి శ్రీనివాస్, తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ప్రముఖ్ వీరరాజు, ఆర్ ఎస్ ఎస్ నాయకులు రామలింగయ్య, విశ్వహిందూ పరిషత్ మాతృమండలి జిల్లా



ఉపాధ్యక్షులు రాధారెడ్డి, దుర్గావాహిణి ప్రముఖ్ ఆర్. అరుణా, గో రక్షక్ భీమ లింగారెడ్డి, శ్రీవారి సేవకులు ఆర్.సోమిరెడ్డి, లలితమ్మ, లక్ష్మీ , అనుపమ, విజయలక్ష్మి, ఎన్. సుభ నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.